కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ శుక్రవారం 11 ఏప్రిల్ 2025
సంపుటి: 15, సంచిక: 4 పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## ఇంటికి చేరుకున్న పవన్ కొడుకు

కొడుకును చూసేందుకు సింగపూర్ వెళ్లిన చిరంజీవి దంపతులు



2



## జగన్ క్షమాపణలు చెప్పాలి

మహిళా పోలీసులు ఉన్నారన్న సోయి లేదా: పురందేశ్వరి

2



### రాహుల్ మెప్పు కోసం రేవంత్

# అడ్డగోలు ప్రసంగాలు

రజాకార్లను తరిమినట్లు... కాంగ్రెస్ ను తరిమి కొట్టడం ఖాయం

బీజేపీ ఎంపీ డా. కే.లక్ష్మణ్

హైదరాబాద్ ఏప్రిల్ 15 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. గుజరాత్ లోని అహ్మదాబాద్ లో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ, సీనియర్ నేత కే.లక్ష్మణ్ స్పందించారు. నిజాం పాలనలో రజాకార్లను తరిమికొట్టినట్లు దేశం నుంచి కాంగ్రెస్ ను తరిమికొట్టడం ఖాయమని లక్ష్మణ్ చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ మరోమారు అధికారంలోకి రావడం అసాధ్యమని, ఆ పార్టీ నుంచి రేవంత్ రెడ్డే చివరి ముఖ్యమంత్రి అని అన్నారు. రేవంత్ రెడ్డిలో అసహనం, అభద్రత కనిపిస్తోందని, ఆ ఆందోళనతోనే రాహుల్ గాంధీ మెప్పుకోసం బీజేపీపై అడ్డగోలుగా విమర్శలు చేస్తున్నారని అన్నారు. బీజేపీ నేతలది బ్రిటీష్ వారసత్వం అంటూ రేవంత్ చేసిన వ్యాఖ్యలను లక్ష్మణ్ తీవ్రంగా ఖండించారు. నిజానికి బ్రిటీష్ పాలకుల వారసత్వాన్ని అందిపుచ్చుకున్నది కాంగ్రెస్ నేతలేనని విమర్శించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ లలో కాంగ్రెస్ అధికారంలో ఉందని చెప్పారు. ఆ మూడు రాష్ట్రాల్లోని ప్రభుత్వాల పరిస్థితి తుమ్మితే ఊడిపోయే ముక్కులాగే ఉందని ఎద్దేవా చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలో

# నర్సరీ, ఎల్‌కేజీ

### ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది నా బ్రాండ్: రేవంత్

- స్కిల్ యూనివర్సిటీలో చేరిన వారికి ఉద్యోగ భద్రత
- ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ
- సైనిక స్కూల్ తరహాలో పోలీస్ స్కూల్
- మహాత్ముడి స్ఫూర్తితో చదువు, ఉద్యోగ నియామకాలపై శ్రద్ధ
- యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు శంకుస్థాపనలో రేవంత్



ప్రతీ నియోజక వర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్

హైదరాబాద్ ఏప్రిల్ 10(నిఘా న్యూస్): ఒక్కొక్కరికి ఒక బ్రాండ్ ఇమేజ్ ఉంటుందనితన బ్రాండ్ యంగ్ ఇండియా అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఇది ప్రతీ పోలీస్ సిబ్బందికి అత్యంత ముఖ్యమైనదని, ఎన్నికల మేనిఫెస్టో లోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా, మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఆనాడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీలకు పునాదులు పడ్డాయని, నెహ్రూ దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరిందన్నారు. దేశ చరిత్రలో ఎంతో మంది ప్రధానులు, ముఖ్యమంత్రులు అయ్యారని, కానీ అందులో కొద్ది మంది మాత్రమే చరిత్రలో గుర్తుండిపోయారని అన్నారు. ఆ కొద్దిమంది తీసుకున్న నిర్ణయాలు చరిత్రను మలుపు తిప్పాయని, ముఖ్యమంత్రుల్లో ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉందని చెప్పుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి ..మిగతా 2లో

## ఆరు నెలల్లో...

# ప్రతి ఇంటికి ఫైబర్ కనెక్టివిటీ

టెలిఫోన్, టెలివిజన్ కనెక్టివిటీలను ఒకే చాట్లో కలిపి అందించడం టీ-ఫైబర్ ప్రత్యేకత

ఐటీ శాఖల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



2

## గచ్చిబౌలి భూములపై...

# కేంద్ర కమిటీకి ప్రభుత్వం నివేదిక



భూమిని పరిశీలించేందుకు కేంద్ర సాధికారిక కమిటీ

విద్యార్థి రాజకీయ నేతలతో పాటు అధికారులతో సమీక్ష

అధ్యయన వివరాలను సుప్రీంకోర్టుకు నివేదించనున్న కమిటీ

హైదరాబాద్ ఏప్రిల్ 10 (నిఘా న్యూస్) నగరంలోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో పర్యావరణ, అటవీ శాఖల కేంద్ర సాధికారిక కమిటీతో తెలంగాణ ప్రభుత్వ అధికారుల భేటీ ముగిసింది. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని పరిశీలించేందుకు కేంద్ర సాధికారిక కమిటీ హైదరాబాద్‌కు వచ్చింది. క్షేత్రస్థాయిలో పరిశీలన చేసింది. అనంతరం అధికారులతో భేటీ అయింది. దాదాపు ..మిగతా 2లో

## పెట్టుబడుల సాధన...

# ఉత్పత్తుల ప్రారంభంతోనే సంతృప్తి

సంస్థల పనులు మొదలయితేనే లక్ష్యం నెరవేరినట్లు

ఎస్ఐపీబీ సమావేశంలో చంద్రబాబు



అమరావతి ఏప్రిల్ 10(నిఘా న్యూస్): రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న సంస్థలు ఉత్పత్తి మొదలు పెడితేనే లక్ష్యం చేరినట్లు అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఆయా సంస్థలు త్వరగా పనులు చేపట్టాల్సి ఉందన్నారు. పెట్టుబడుల సాధన ఫలితాలు క్షేత్రస్థాయిలో కనిపించాలన్నారు. సచివాలయంలో గురువారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. మంత్రులు లోకేశ్, టీ జీ భరత్, అనగాని సత్యప్రసాద్, సుభాష్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో వివిధ పరిశ్రమల ఏర్పాటు ప్రతిపాదనలపై చర్చించిన సీఎం వాటికి ఆమోదం తెలిపారు. సంస్థల ఏర్పాటు అనంతరం ఉద్యోగాలు పొందిన వారి వివరాలతో త్వరలో పోర్టల్ ఏర్పాటు ..మిగతా 2లో

# విశాఖ మేయర్‌పై అవిశ్వాసం

విదేశాలలో వైసీపీ, టిడిపి కార్పొరేటర్ల క్యాంపులు

19వ తేదీన ప్రత్యేక కౌన్సిల్ సమావేశం



2

## మీరు కోరుకున్న విధంగా...

# జగన్ పాలన

జగన్ 2 పాలన కోసం ప్రజల ఎదురుచూపులు

అబద్ధాలతో కాలక్షేపం

పాత బీహార్‌లా ఏపీ తయారయ్యింది

రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది

కర్నూలు జిల్లా నేతలతో వైకాపా అధినేత జగన్



అమరావతి ఏప్రిల్ 10(నిఘా న్యూస్): ఈసారి కచ్చితంగా మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది. జగన్ 2.పాలనలో మీకు కావాలనుకుంటున్న విధంగా జగన్ ను చూస్తారంటూ ఉమ్మడి కర్నూలు జిల్లా నేతలతో మరోసారి వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏపీ పాత బీహార్ లా తయారైందని సంచలన వ్యాఖ్యలు చేసిన ఆయన. ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని ఆరోపించారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేని సీఎం చంద్రబాబు నాయుడు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ దుయ్యబట్టారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఉమ్మడి కర్నూలు జిల్లా నేతలతో వైసీపీ అధినేత వైఎస్ జగన్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి హాజరైన ఉమ్మడి కర్నూలు జిల్లాకు సంబంధించిన ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు ..మిగతా 2లో



## సమాజంలో ఆయుధం పట్టడమే

# అసలైన సమస్య

జర్నలిజం అంటే ఏ ఇజం వైపు మొగ్గు చూపకుండా నిజం మాత్రమే వినిపించాలి

సమాజాన్ని చీల్చే వారికి ప్రాధాన్యత ఇవ్వకూడదు

పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ప్రతినిధులతో సమావేశం

హైదరాబాద్ ఏప్రిల్ 10 (నిఘా న్యూస్): సానుకూల దృక్పథం పెంపొందించేలా, ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెంచేలా మీడియా కృషి చేయాలని పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సూచించారు. వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా తెలంగాణ ప్రతినిధులు గురువారం వెంకయ్య నాయుడుని హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ప్రచురించిన శ్ర విశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగ ప్రతిని వెంకయ్యనాయుడుకి ..మిగతా 2లో



## జగన్ క్షమాపణలు చెప్పాలి

**మహిళా పోలీసులు ఉన్నారన్న సోయి లేదా: పురందేశ్వరి**

**విజయవాడ ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** శాంతిభద్రతలను కాపాడటం కోసం ప్రాణాలు సైతం పణంగా పెట్టే పోలీసులపై వైకాపా అధినేత వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలు సరికాదని భాజపా ఎంపీ పురందేశ్వరి మండిపడ్డారు. వారు ఎన్నో కష్టతరమైన పరీక్షల్లో నెగ్గి పోలీస్ యూనిఫామ్ సంపాదించుకుంటారని తెలిపారు. పోలీసుల్లో మహిళలూ ఉన్నారన్న విషయం మర్చిపోయి జగన్ చేసిన వ్యాఖ్యలను ఆమె తప్పుబట్టారు. పోలీసు వ్యవస్థకు ఆయన క్షమాపణలు చెప్పాలని పురందేశ్వరి డిమాండ్ చేశారు.



## ఆరు నెలల్లో... ప్రతి ఇంటికి ఫైబర్ కనెక్టివిటీ

**హైదరాబాద్ ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు తాజాగా టి-ఫైబర్ ఆఫీస్ లో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల ప్రజలందరికీ ఇంటర్నెట్ కనెక్టివిటీ అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. శ్రీధర్ బాబు పేర్కొన్నదానినిబట్టి, ఇప్పటికే దాదాపు 20 జిల్లాల్లో ఫైబర్ కనెక్టివిటీ కార్యక్రమం తుది దశలో ఉంది. త్వరలోనే ఆ ప్రాంతాలకు సేవలు అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. ఇంటర్నెట్, టెలిఫోన్, టెలివిజన్ కనెక్టివిటీలను ఒకే చాట్లో కలిపి అందించడం టీ-ఫైబర్ ప్రత్యేకత. దేశవ్యాప్తంగా ఇదే తరహా సేవలు అందించే తొలి ప్రాజెక్టుగా టీ-ఫైబర్ నిలుస్తుంది," అని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 43 వేల కిలోమీటర్లకు పైగా ఫైబర్ కేబుల్ విస్తరించబడిందని, ఇది నిజంగా గర్వకారణమని మంత్రి పేర్కొన్నారు. అయితే, అటవీ ప్రాంతాల్లో పని చేపట్టేందుకు కేంద్ర అటవీ శాఖ నుండి కొన్ని కొత్త సమస్యలు ఎదురవుతున్నట్లు చెప్పారు. మరింత మందికి ఈ సేవలు చేరాలంటే ధర పరంగా అందుబాటులో ఉండాలన్న ఆలోచనతో టీ ఫైబర్, టి నెక్స్ట్ సేవలను అతి తక్కువ ధరకు అందించేందుకు ప్రభుత్వ ఆలోచనలో ఉందని వివరించారు. మరో ఆరు నెలల్లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ప్రతి ఇంటికీ ఫైబర్ కనెక్టివిటీతో పాటు స్మార్ట్ టీవీ సేవలను కూడా అందించాలన్నది మా లక్ష్యం అని మంత్రి స్పష్టం చేశారు. కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ టి ఫైబర్ ఉద్యోగులు అంతర్జాతీయ స్థాయిలో పేరు గడించేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు.

## పెట్టుబడుల సాధన... ఉత్పత్తుల ప్రారంభంతోనే సంతృప్తి

మొదటి పేజీ తరువాయి...

చేస్తాం. ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరకే భూకేటాయింపులు ఉంటాయి. కొత్తగా రాష్ట్రానికి రూ.31,167 కోట్ల పెట్టుబడులు, 32,633 ఉద్యోగాలు వచ్చాయి. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల కాలంలో ఐదు ఎస్ఐపీబీ సమావేశాలు జరిగాయి. కూటమి ప్రభుత్వంలో 11 నెలల్లోనే 5 సమావేశాలు నిర్వహించామని అన్నారు.

## విశాఖ మేయర్‌పై అవిశ్వాసం

**విశాఖపట్నం ఏప్రిల్ 10(నిఘా న్యూస్):** గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ రాజకీయాలు అనూహ్యమైన మలుపులు తిరుగుతున్నాయి. పోటాపోటీ క్యాంప్‌లు నడుపుతున్న టీడీపీ, వైసీపీలు శిబిరాలను విదేశాలకు తరలించాయి. దీంతో మేయర్ హరి వెంకట కుమారి అవిశ్వాస పరీక్ష చుట్టూ ఉత్కంఠ రెట్టింపైంది. గ్రేటర్ మేయర్ పీఠంపై కన్నేసిన టీడీపీ నో కాన్ఫిడెన్స్ నోటీసులు ఇచ్చింది. ఈ మేరకు ఏప్రిల్ 19వ తేదీన ప్రత్యేక కౌన్సిల్ సమావేశం జరగనుంది. ఎక్స్ ఆఫీస్ లో కలిపి మ్యాజిక్ ఫిగర్ 74 కాగా గ్రేటర్‌లో బలాబలాలపై కూటమి, వైసీపీ ఎవరి లెక్కలు వాళ్లవి. బీజేపీ, జనసేనతో కలిసి తమ బలం 61కి పెరిగిందని మేయర్ పదవి దక్కించుకోవడం ఖాయం అనే ధీమా టీడీపీలో కనిపిస్తోంది. అయితే, ఈ నెంబర్ గేమ్ ను వైసీపీ పట్టించుకోవడం లేదు. ఎక్స్ ఆఫీషియోతో కలిపి తమ సంఖ్యా బలం 37గా లెక్కేసుకుని అవిశ్వాసం వీగిపోవడం ఖాయం అనే అంచనాకు వచ్చింది. అటు కూటమి, ఇటు వైసీపీ రెండు చాలా కాన్ఫిడెంట్ గా కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ముందుగానే తన కార్పొరేటర్లను బెంగుళూరు తరలించేసింది. సమయం దగ్గర పడుతున్న తరుణంలో అనూహ్యంగా శిబిరాన్ని శ్రీలంకకు మార్చేస్తోంది. అందరూ కాకపోయినా కొంత మందిని షిఫ్ట్ చేయడం అనివార్యంగా భావించినట్టు తెలిసింది. అదే సమయంలో వైసీపీలో గెలిచి ఇటీవల కూటమిలో చేరిన కార్పొరేటర్లతో సంప్రదింపులు జరుగుతున్నాయి. ప్రస్తుతం వున్న లెక్క ప్రకారం కూటమికి ఇద్దరు సభ్యులు అవసరం వుంది. దీంతో వైసీపీ పూర్తి స్థాయి వ్యూహం పన్ని అమలు చేస్తోంది. మరోవైపు, సంఖ్యాబలం కాపాడుకోవడం ఇప్పుడు కూటమికి పెద్ద టాస్క్. దీంతో కొన్నిరోజులుగా భీమిలిలో నడుస్తున్న క్యాంప్ ను మలేషియాకు తరలించింది. తొలి ప్రయత్నంలో 26 మంది విదేశాలకు జంప్ అయ్యారు. నిజంగానే మేయర్ ను దించే సంఖ్యాబలం ఉంటే విదేశాల్లో శిబిరాలు ఎందుకో చెప్పాలని వైసీపీ ప్రశ్నిస్తోంది. మేయర్ పై అవిశ్వాసం ప్రకటించిన కూటమి. ఇప్పుడు డిప్యూటీ మేయర్ కు నోటీసులు ఇచ్చింది. డిప్యూటీ మేయర్ శ్రీధర్ ను తప్పించాలని భావిస్తుండగా, జనసేన ఓటు కీలకంగా మారింది. మొత్తం పార్టీకి 11మంది సభ్యులు ఉండగా, క్యాంప్ రాజకీయాలు వద్దని హైకమాండ్ వారించినట్టు తెలిసింది. అయితే, మేయర్ పై అవిశ్వాసం ఆషామాషీ వ్యవహారం కాదని అర్థం కావడంతో అధికార, విపక్షాలు వ్యూహాలు రాటు దేలుతున్నాయి.

# ప్రభుత్వ పాఠశాలలో నర్సరీ, ఎల్‌కేజీ

మొదటి పేజీ తరువాయి...

అన్నారు. రూ.2 కిలో బియ్యంతో ఎన్టీఆర్ ప్రతీ పేదవాడి మనసులో స్థానం సంపాదించుకున్నారని, హైదరాబాద్‌లో ఐటీని అభివృద్ధి చేసి చంద్రబాబు నాయుడు ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారని ముఖ్యమంత్రి కొనియాడారు. రైతు బాంధవుడిగా ప్రజలు వైఎస్‌ను గుర్తుంచు కుంటారని, అలాగే ఇవాళ తాను క్రియేట్ చేసిన తన బ్రాండ్ 'యంగ్ ఇండియా' మహాత్ముడి స్ఫూర్తితో యంగ్ ఇండియా బ్రాండ్‌ను తెలంగాణలో క్రియేట్ చేసుకున్నామని అన్నారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని, అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది మా బ్రాండ్ అని, నిరుద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఆనంద్ మహేంద్రను యూనివర్సిటీకి చైర్ పర్సన్‌గా నియమించుకున్నామని, ఇవాళ యూనివర్సిటీలో చేరిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ భద్రత ఉందని, దేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వచ్చే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమీని ఏర్పాటు చేసుకోబోతున్నామని చెప్పారు. ప్రతీ నియోజక వర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు. ప్రాథమిక స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకోకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతుతోందని అన్నారు. ఒకటో తరగతి నుంచి ఉన్న ప్రభుత్వ స్కూల్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చి... ప్రీ-స్కూల్ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. సైనిక్ స్కూల్‌కు ధీటుగా పోలీస్ స్కూల్‌ను తీర్చి దిద్దాలని.. ఇందుకు కావాల్సిన నిధులు ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. పోలీస్ స్కూల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యతని. సామాజిక బాధ్యతగా ప్రైవేటు కంపెనీలు పోలీస్ స్కూల్‌కు ఆర్థిక సాయం అందించాలని కోరారు. పోలీస్ స్కూల్ కోసం



రూ.100 కోట్ల కార్పస్ ఫండ్ క్రియేట్ చేసుకోవాలని ఇందుకు అవసరమైన అనుమతులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొందరు తీసుకున్న నిర్ణయాలే చరిత్రలో నిలిచి పోతాయి. ఎవరికి నచ్చినా నచ్చకపోయినా. పీవీ సంస్కరణలు గుర్తించాల్సిందేనని అధికారులకు విజ్ఞప్తి చేశారు. మేము విధివిధానాలు సృష్టిస్తాం. దాన్ని అమలు చేయాల్సింది మీరు. నా బ్రాండ్ యంగ్ ఇండియా అన్నారు. యంగ్ ఇండియా యూనివర్సిటీ ఏర్పాటు చేసుకుంటున్నాం.. ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉంటుంది. నా బ్రాండ్ యంగ్ ఇండియా అని తెలిపారు. సౌత్ కొరియా ఒక చిన్న స్పోర్ట్స్ యూనివర్సిటీ దేశ ఖ్యాతిని పెంచింది. ఇంత పెద్ద దేశంలో ఒలంపిక్స్ లో చిన్న మెడల్ కూడా రాలేదు.

ఇంజనీరింగ్ పట్టా తీసుకుని పోతే తల్లిదండ్రులకు సంతోషం. ఉద్యోగాల కోసం కంపెనీలకు పోతే అప్లికేషన్ కూడా నింపలేని పరిస్థితి. యంగ్ ఇండియా స్కూల్ యూనివర్సిటీనీ బెస్ట్ యూనివర్సిటీగా రూపొందిస్తాం. రాజకీయ ఆలోచనలు చేయలేదు స్కిల్ యూనివర్సిటీలో సక్సెస్ ఉన్న కంపెనీలు ఇందులో భాగస్వామ్యం అయ్యాయి. యంగ్ ఇండియా స్కూల్ యూనివర్సిటీలో చేరిన వాళ్ళకి 100 శాతం ఉద్యోగాలు వచ్చాయి. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో కూడా పెద్ద కంపెనీలు పోటీ పడుతున్నాయి. పోలీసులకు యంగ్ ఇండియా స్కూల్ అత్యంత ముఖ్యమైందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 16నెలల్కైనా బ్రాండ్ ఎందుకు సృష్టించుకోలేదని నన్ను కొందరు అడుగుతున్నారు. యంగ్ ఇండియాలో చదువు, ఉపాధే నా బ్రాండ్. కొందరు ఉద్యమ నేతలం, తెలంగాణ ప్రదాతలమని అనుకుంటున్నారు. దేశానికే దార్శనికుడు పీవీ నరసింహారావు. యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని స్థాపించాం. దేశ భవిష్యత్తు తరగతి గదిలో ఉంది. కేజీ టు- పీజీ వరకు నిధుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు రావు. యంగ్ఇండియా పోలీస్ స్కూల్‌కు రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్‌ను సమకూర్చుకోవాలి. నిధుల విషయంలో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్ లో కనీస వసతులు లేవు.. ప్రతి నియోజక వర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం. 25 ఎకరాల్లో స్కూల్ ప్రతీ స్కూల్ కి 200 కోట్లు విద్యా విధానంలో చిన్న గ్యాప్ ఉంది. ప్రైవేటు స్కూల్ లో విద్యార్థులు ఎక్కువ. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యావంతులు. కానీ ఇక్కడ చదివే పిల్లలు 18 లక్షల మందే చదువుతున్నారు.. నర్సరీ కూడా ప్రభుత్వ స్కూలులో ఏర్పాటు చేయాలని ప్లే స్కూల్ పెట్టాలని మా ఆలోచన త్వరలోనే అమలులోకి తెస్తాం. సైనిక్ స్కూల్ తో మనం పోటీ- పడాలని అన్నారు.నేను ఉన్నంత కాలం మీకు నిధులు అనుమతులకు లోటు ఉండదని అన్నారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, కమిషనర్ సివి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటికి చేరుకున్న పవన్ కొడుకు

**కొడుకును చూసేందుకు**

**సింగపూర్ వెళ్లిన చిరంజీవి దంపతులు**



**హైదరాబాద్ ఏప్రిల్ 10 (నిఘా న్యూస్)** సింగపూర్‌లోని ఓ స్కూల్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో పవన్ కళ్యాణ్ కొడుకు మార్క్ శంకర్ గాయపడిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో మార్క్ శంకర్ ఊపిరితిత్తుల్లోకి పొగ చేరడంతో వెంటనే ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించారు. ఈ విషయం తెలిసి పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు మెగా ఫ్యాన్స్ అంతా ఆందోళన చెందుతున్న నేపథ్యంలో మార్క్ శంకర్‌ని చూడటానికి, ఆయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడానికి స్వయంగా సతీమణి సురేఖను తీసుకొని సింగపూర్ వెళ్లారు చిరంజీవి. ఈ క్రమంలోనే తాజాగా మార్క్ శంకర్ ఆరోగ్య పరిస్థితి తెలియజేస్తూ ట్వీట్ పెట్టారు. మా బిడ్డ మార్క్ శంకర్ ఇంటికొచ్చేసాడు. అయితే ఇంకా కోలుకోవాలి. మా కులదైవమైన ఆంజనేయ స్వామి దయతో, కృపతో త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో, మళ్ళీ మామూలుగా ఎప్పటిలానే ఉంటాడు. రేపు హనుమత్ జయంతి, ఆ స్వామి ఓ పెద్ద ప్రమాదం నుంచి, ఓ విషాదం నుంచి ఆ పసి బిడ్డని కాపాడి మాకు అండగా నిలిచాడు.

## గచ్చిబౌలి భూములపై... కేంద్ర కమిటీకి ప్రభుత్వం నివేదిక

మొదటి పేజీ తరువాయి...

మూడు గంటలపాటు ప్రభుత్వ అధికారులతో కమిటీ భేటీ అయింది. సీఎస్ శాంతికుమారి, పరిశ్రమల శాఖ కార్యదర్శి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, డీజీపీ జితేందర్, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమావేశానికి హాజరయ్యారు. 400 ఎకరాల భూమికి సంబంధించిన రికార్డులు, ప్రభుత్వ విధివిధానాలు, ఈ క్రమంలో చోటుచేసుకున్న పరిణామాలపై పూర్తి వివరాలతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కమిటీకి నివేదిక సమర్పించారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ఇవాళ కమిటీ వరుస సమావేశాలు నిర్వహించింది. ఉదయం భూములను సందర్శించిన కమిటీ క్షేత్రస్థాయిలో పరిస్థితులపై వివరాలను తెలుసుకుంది. అనంతరం ఎంసీహెచ్ఆర్‌డీలో విద్యార్థి సంఘాల నేతలతో భేటీ అయి వివరాలు సేకరించింది. తాజ్ కృష్ణలో భారాస నేతలతో భేటీ అయింది. మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు నేతృత్వంలోని బృందం ఈ వ్యవహారంపై కమిటీకి నివేదిక ఇచ్చింది. హెచ్‌సీయూ పాలకవర్గం, భాజపా ఎంపీలతోనూ భేటీ అయిన కమిటీ, భూముల అంశంపై సమగ్ర వివరాలు తీసుకుంది. టీజీఐఐసీ ఈ భూములను చదును చేపట్టిన నేపథ్యంలో సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నివేదిక అందజేయాలని కమిటీకి సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే బుధవారం సెంట్రల్ ఎంపవర్ కమిటీ ఛైర్మన్ సిద్ధాంత దాస్, మరో ఇద్దరు సభ్యులు హైదరాబాద్‌కు వచ్చారు. వీరు కంచ గచ్చిబౌలి భూముల్లో పరిశీలన జరిపి.. వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేసి సుప్రీంకోర్టుకు నివేదిక అందించనున్నారు.

## సమాజంలో ఆయుధం పట్టడమే అసలైన సమస్య

మొదటి పేజీ తరువాయి...

అందించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడారు. వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియాలు సంచనాలకు దూరంగా, వాస్తవాలకు దగ్గరగా సమాచారాన్ని ఇవ్వాలన్నారు. సమాజ నిర్మాణంలో, దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాల్సిన మీడియా విశ్వసనీయతను పోగొట్టుకోకూడదని సూచించారు. జర్నలిజం అంటే ఏ ఇజం వైపు మొగ్గు చూపకుండా నిజం మాత్రమే వినిపించే, చూపించే విధంగా ఉండాలి. కొంతమంది నేతలు సమాజాన్ని చీల్చే విధంగా, కులమత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తున్నారు. జర్నలిస్టులు అటువంటి వారికి ఏమాత్రం ప్రాధాన్యం ఇవ్వకూడదు. జాతీయతా భావాన్ని పెంచే విధంగా, సమాజాన్ని ఐక్యంగా ఉంచడానికి పాటుపడే నేతలకు మద్దతుగా జర్నలిస్టులు, మీడియా ఉండాలి. అని సూచించారు. మావోయిస్టుల శాంతి ప్రతిపాదనపై అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ ప్రజలు శాంతిని స్వాగతిస్తారని, ఆయుధం పట్టడమే అసలు సమస్య అని, వారు ఆయుధాలు వీడాలని అన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించాలన్నారు. తమ సిద్ధాంతం బలమైనది అని విశ్వసించినప్పుడు ప్రజల తీర్పు కోరాలని, ప్రజాస్వామ్యబద్ధంగా జరిగే ఎన్నికల్లో పోటీ చేసి ప్రజల మద్దతు కోరాలని అన్నారు. కొంత మంది రాజకీయ నేతలు వాడుతున్న అభ్యంతకర భాషపై అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ రాజకీయాల్లో ఉన్నప్పుడు భాష హుందాగా ఉండాలన్నారు. బూతులు మాట్లాడే నేతలకు పోలింగ్ బూత్ లలో సమాధానం చెప్పాలని తాను ఎప్పుడూ చెబుతుంటానని, ప్రజలు అలాంటి నేతలకు బుద్ధి చెప్పడం మనం చూశామని చెప్పారు.కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా తెలంగాణ గౌరవ అధ్యక్షులు నందనం కృపాకర్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సిద్దిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, హైదరాబాద్‌హెఅధ్యక్షుడు జోశ్యుల బాలకృష్ణ, హైదరాబాద్ కార్యదర్శి పి. కోటిరెడ్డి పాల్గొన్నారు.



## భారత్‌కు చేరుకున్న తహవూర్ రాణా

**ఎన్ఐఏ కస్టోడియల్ రిమాండ్‌లో!**

**తహవూర్ రాణాను భారత్‌కు తీసుకొచ్చిన అధికారులు**

**కస్టోడియల్ రిమాండ్ కోరనున్న ఎన్ఐఏ**

ముంబయి ఉగ్రదాడి నిందితుడు తహవ్వుర్ రాణాను అమెరికా నుంచి దిల్లీకి తీసుకొచ్చారు. ఆయనను తీసుకొచ్చిన భారత్ పంపిన ప్రత్యేక విమానం పాలం విమానాశ్రయంలో ల్యాండ్ అయింది. ఈ మేరకు జాతీయ దర్యాప్తు సంస్థ అధికారికంగా ప్రకటించారు. 2008 అల్లకల్లోలం వెనుక కీలక కుట్రదారుడిని న్యాయం ముందు నిలబెట్టడానికి ఏళ్ల తరబడి చేసిన నిరంతర ప్రయత్నాల తర్వాత తహవూర్ హుస్సేన్ రాణాను అప్పగించడంలో విజయం సాధించినట్లు ఎన్ఐఏ తెలిపింది. అప్పగింతను అడ్డుకునేందుకు రాణా అమెరికాలో అన్ని చట్టపరమైన మార్గాలను వినియోగించుకున్న తర్వాత చివరికి అతడిని మనకు అప్పగించినట్లు ఎన్ఐఏ ప్రకటించింది.

### భద్రత కట్టుదిట్టం

ఈ మేరకు అంతకుముందే ఎన్ఐఏ అధికారులు పాలం ఎయిర్ ఫోర్స్ బేస్‌లో సిద్ధంగా ఉన్నారు. భారత్‌కు రాగానే రాణాను ఎన్ఐఏ అధికారులు అరెస్ట్ చేసి దిల్లీ పటియాలా హౌస్ కాంప్లెక్స్‌లోని ఎన్ఐఏ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచేందుకు ఏర్పాట్లు చేశారు. కోర్టు రిమాండ్ విధించిన వెంటనే తిహాడ్ జైలుకు తరలించేలా ఏర్పాట్లు చేశారు. పాలం విమానాశ్రయం, పటియాలా హౌస్ కోర్టు, తిహాడ్ జైలు వద్ద భారీగా భద్రతా బలగాలను మోహరించారు. తిహాడ్ జైలులో అత్యంత భద్రత కలిగిన బ్యారక్ లో రాణాను ఉంచేందుకు సర్వం సిద్ధం చేశారు. జైలు నంబర్ 2లో అతడిని ఉంచనున్నట్లు తెలుస్తోంది. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఎన్ఐఏ ప్రధాన కార్యాలయం ఎదురుగా ఉన్న జవహార్‌లాల్ నెహ్రూ స్టేడియం మెట్రో స్టేషన్ రెండో గేటును మూసివేశారు. అక్కడ భద్రత కట్టుదిట్టం చేశారు.

### ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్

తహవ్వుర్ రాణా అప్పగింత నేపథ్యంలో ముంబయి దాడుల కేసులో పటిష్టమైన వాదనలు వినిపించేందుకు కేంద్ర హోంశాఖ పటిష్టమైన న్యాయవాద బృందాన్ని సిద్ధం చేసింది. రాణా అప్పగింత కోసం అమెరికా కోర్టులో వాదనలు వినిపించిన బృందానికి నాయకత్వం వహించిన సీనియర్ న్యాయవాది దయాన్ కృష్ణన్, ఎన్ఐఏ తరపున వాదనలకు నేతృత్వం వహించనున్నారు. మరో సీనియర్ క్రిమినల్ లాయర్ "నరేందర్ మాన్"ను ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కేంద్ర హోంశాఖ నియమించింది. దయాన్ కృష్ణన్‌కు నరేందర్ మాన్ సహాయ సహకారాలు అందించనున్నారు. ఎన్ఐఏ న్యాయవాద బృందంలో సంజీవి శేషాద్రి, శ్రీధర్ కాలే కూడా ఉన్నారు.

# మీరు కోరుకున్న విధంగా జగన్ పాలన

మొదటి పేజీ తరువాయి...

దిశా నిర్దేశం చేశారు. మంచి చేశాం కాబట్టే ఇవాళ వైసీపీ నేతలు గర్వంగా ప్రజల్లోకి వెళ్లగలుగుతున్నారని నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. వైసీపీకి మొదటి బీజం కర్నూలు జిల్లా నల్లకాలువలోనే పడిరది. కేవలం ఇచ్చిన మాటకోసం ఎందాకైనా వెళ్లామన్నారు. ఆ ప్రస్థానంలో వైసీపీ ఆవిర్భవించింది. బలమైన పార్టీగా ఎదిగింది. ఆరోజు నుంచి ఈరోజు వరకూ విలువలు, విశ్వసనీయతకు అర్థం చెప్పిన వైసీపీలో ఈ రెండిరటిని చూసి తనతో పాటుగా అందరూ అడుగులో అడుగు వేశారన్నారు. చంద్రబాబు మాటలను ప్రజలు నమ్మారు. ప్రతి ఇంటికీ తన మనుషులను చంద్రబాబు పంపాడు. కరపత్రాలు, బాండ్లు చంద్రబాబు పేరిట పంచారు. ప్రతి వర్గాన్నీ మోసం చేశారు. పదిశాతం ప్రజలు జగన్ చేశాడు కాబట్టి, చంద్రబాబుకూడా చేస్తాడని నమ్మారు కాబట్టే 50 శాతం నుంచి 40 శాతానికి వైసీపీ ఓటు షేరు తగ్గింది. చంద్రబాబు వచ్చి 11 నెలలు అయిపోయింది. రెండు బడ్జెట్లు పెట్టిన చంద్రబాబు హామీలు నెరవేరుస్తాడని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నా, హామీలు అమలు చేయాలంటే భయం వేస్తుందంటూ చంద్రబాబు రాష్ట్రానికున్న అప్పులపై అబద్ధాలు చెప్తున్నారన్నారు. ఏపీ పాత బీహార్ లా తయారైందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని ఆయన ఆరోపించారు.వైసీపీ అన్నా.. వైసీపీ కార్యకర్త అన్నా కూడా చంద్రబాబుకు



భయం. హామీల అమల్లో, పాలనలో ఘోరంగా ఆయన విఫలమయ్యారు. టీడీపీ కేడర్, నాయకులు ప్రజల దగ్గరకు వెళ్లే పరిస్థితి లేదు. ప్రజలకు దగ్గరకు వెళ్తే ఖచ్చితంగా నిలదీస్తారు. అందుకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. అవినీతి విచ్చలవిడిగా కొనసాగుతోంది. ప్రతి గ్రామంలోనూ మద్యం షాపులు, బెల్టుషాపులు యధేచ్చగా వెలిశాయి. పేకాట క్లబ్బులు, ఇసుక, మట్టి, మైనింగ్ మాఫియాలు నడుస్తున్నాయి. వ్యవస్థలన్నీ పూర్తిగా నాశనం అయిపోయాయి. చంద్రబాబు పాలనలో ఆరు నెలలు తిరక్కముందే ప్రజలకు తోడుగా మనం నిలబడాల్సిన పరిస్థితి వచ్చింది. రామగిరి ఎంపీపీ ఉప ఎన్నికలో వైసీపీ 10కి 9 చోట్ల గెలిచింది. అక్కడ గెలవాల్సింది వైసీపీ అయితే అక్కడ ఎన్నికను తారుమారు చేయడానికి ప్రయత్నించారు. కోర్టు ఆదేశాలతో ఎంపీటీసీలకు భద్రత ఇవ్వాల్సింది పోయి, పోలీసులే ఎంపీటీసీలను బెదిరించే కార్యక్రమాలు చేశారు. రామగిరి ఎస్సై, ఎంపీటీసీల వాహనం ఎక్కాడు. వీడియో కాల్‌లో ఎమ్మెల్యేతోనూ, ఎమ్మెల్యే కుమారుడితోనూ టీడీపీకి అనుకూలంగా ఓటేయమని బెదిరించారు. వైసీపీ పార్టీ ఎంపీటీసీలు ఎన్నిక సమయానికి వెళ్లకుండా అడ్డుకున్నారు. వేరే మండల కేంద్రానికి తీసుకెళ్లి బైండోవర్ చేసే కార్యక్రమం చేశారు. దీనికి వ్యతిరేకంగా ధర్నాచేస్తే పార్టీ జిల్లా అధ్యక్షురాలు మీద, ఇన్‌ఛార్జి మీద కేసులు పెట్టారు. దీని తర్వాత మన పార్టీ తరఫున యాక్టివ్‌గా ఉన్న లింగమయ్యను హత్యచేశారని ఆరోపించారు. ఇంతలా దిగజారి పోవాల్సిన అవసరం ఉందా. ఇలాంటి పరిస్థితుల మధ్య మనం యుద్ధం చేస్తున్నాం.. కష్టాలు అనేవి శాశ్వతంగా ఉండవు. పార్టీ నాయకులు, కార్యకర్తలు గట్టిగా నిలబడాలి.వైసీపీ ఖచ్చితంగా అధికారంలోకి వస్తుంది.. జగన్ 2. లో ప్రతి కార్యకర్తకు జగన్ భరోసాగా ఉంటాడని స్పష్టం చేశారు. సమావేశానికి మాజీ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి, మేయర్ బీవై రామయ్య, మాజీ ఎమ్మెల్యేలు శ్రీదేవి, శిల్పా రవి, కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్ సహా పలువురు నేతకు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ కళ్యాణం



**ఉప్పల్, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** తెలంగాణ ఉద్యమకారుడు, బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నేర్ధం భాస్కర్ గౌడ్ నివాసంలో ఘనంగా శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారికి నేర్ధం భాస్కర్ దంపతులు బోనాలు సమర్పించారు. కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తిలకించారు. కళ్యాణ మహోత్సవంలో ఎం.ఉపేందర్ గౌడ్, పంజాల శ్రవణ్ గౌడ్, గజ్జెల సత్యరాజ్ గౌడ్, బూత్కూరి నవీన్ గౌడ్, కోలా రవికుమార్ గౌడ్, వెంకటేష్ గౌడ్, జల్లి మోహన్, ఆకిటి బాల్ రెడ్డి, బోల్లెపల్లి స్వామి గౌడ్ లతోపాటు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ లో చలివేంద్రాన్ని ప్రారంభించిన రాగిడి




**మల్లాపూర్, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** బి ఆర్ఎస్ నాయకుడు మహ్మద్ రిజ్వాన్ ఆధ్వర్యంలో మల్లాపూర్ లోని అన్నపూర్ణ కాలనీలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జి రాగిడి లక్ష్మా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఎంతగానో దోహద పడతాయని పేర్కొన్నారు. స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ హెచ్‌బి కాలనీ కార్పొరేటర్ ప్రభుదాస్, డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## హిందూ స్మశాన వాటికను వైకుంఠ ధామంగా తీర్చి దిద్దుతా: శాంతి



**నాచారం, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** నాచారం ఎర్రకుంటలోని హిందూ స్మశాన వాటికలో చాలా కాలం క్రితం నిర్మించిన స్నానాల గదులు, మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరుకున్నాయి వీటి స్థానంలో కొత్త మరుగుదొడ్లు మరియు స్నానాల గదుల నిర్మాణానికి, అలాగే ఒక అదనపు బర్నింగ్ ప్లాట్ ఫామ్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇదే విషయమై నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి అధికారులతో కలిసి స్మశాన వాటికలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో డి.ఈ బాలకృష్ణ, ఏ.ఈ కీర్తి, డి.ఈ పవన్ , ఏ.ఈ వినీత్ బి ఆర్ ఎస్ నాయకులు దాసరి కర్ణ, కట్ట బుచ్చన్న గౌడ్, చిలుక శంకర్ ,రామచందర్, వినయ్, మల్లికార్జున గౌడ్, యాదగిరి, కృష్ణ, శ్రీరాములు, వెంకటేశ్వర్లు, వాసు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయానికి గంధం జోత్స్న భారీ విరాళం



**రామంతాపూర్, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** రామాంతపూర్ డివిజన్ న్యూ గొఖలే నగర్ శ్రీ అయ్యప్ప స్వామి వారి విగ్రహ పునః ప్రతిష్ట రజతోత్సవ ఆహ్వాన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్న పాల్గొని ఆలయం పునర్నిర్మాణానికి రెండు లక్షల యాభై వేల రూపాయలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు మాజీ కార్పొరేటర్ దంపతులను ఘనంగా సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మురళిధర్ ,దయాకర్ రెడ్డి ,నగేష్ గుప్తా, రాజి రెడ్డి, చంద్రా రెడ్డి, రేవు నరసింహ, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులను పరిశీలించిన కమీషనర్ సరస్వతి



**బాలాపూర్, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** బడంగ్పేట్ నగరపాలక సంస్థ 4వ డివిజన్లోని శేషాద్రి నగర్ కాలనీలో నిర్మాణంలో ఉన్న 50 లక్షల వ్యయంతో చేపట్టిన బీటీ రోడ్డును మున్సిపల్ కమిషనర్ పి సరస్వతి పరిశీలించారు. నాణ్యత లోపం లేకుండా త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆమె అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి శ్యాంసుందర్, మేనేజర్ నాగేశ్వరరావు, ఏఈ వినీల్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ వి.యాదగిరి, వర్క్స్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


# చిలుకా నగర్ లో 85 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి



### సిసి రోడ్లకు శంకుస్థాపన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**చిలుకానగర్, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** చిలుకానగర్ డివిజన్లోని బీరప్ప గడ్డ, న్యూ రాంనగర్ కాలనీ, రాఘవేంద్ర నగర్ కాలనీ తదితర కాలనీలలో సుమారు రూ.80 లక్షల నిధుల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్ల పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై చిల్కానగర్ కార్పొరేటర్ గీతతో కలిసి సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ 70 శాతం స్లమ్ ఏరియా ఉండడం కారణంగా ఎక్కువ నిధులు వెచ్చించి చిల్కానగర్ డివిజన్ కు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. డివిజన్ లో సుమారు 80 శాతం పనులు పూర్తి చేశామని మిగతా 20 శాతం పనులను తొందరలో పూర్తి చేస్తామని ఎక్కడ ఖాళీ ప్రభుత్వ స్థలాలు పార్కులలో ఓపెన్ జిమ్ లను ర్పాటు చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా కార్పొరేటర్ గీత ప్రణాళిక బద్ధంగా వచ్చిన నిధులను స్ట్రామ్ వాటర్ డ్రైన్ ,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ పైప్ లైన్ అనంతరం సిసి రోడ్లతో ఒక ప్రణాళిక బద్ధంగా పనులను పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని వారిని అభినందించారు. అనంతరం కార్పొరేటర్ గీత మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ లో నాలుగు సంవత్సరాలల్లో సుమారు 85 కోట్ల రూపాయల నిధులు వివిధ అభివృద్ధి పనులకు వెచ్చించడం జరిగిందని, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ పై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ నిధులు వెచ్చించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అనునిత్యం అధికారులను సంప్రదిస్తూ పెద్ద ఎత్తున నిధులు కేటాయింప చేసే విషయంలో సహకరిస్తున్నందుకు వారికి డివిజన్ ప్రజల తరఫున మా తరఫున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు డి.ఇ.వినీల్ గౌడ్, ఏ.ఈ. రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, బిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు కాలనీల, బస్తీల అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం



**ఉప్పల్, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జి పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికి సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అశోక్ రూ.34 వేలు, నగర వెంకటేశ్వర్లు రూ.34 వేలు, మామిళ్ళ లక్ష్మణ్ 60,వేలు, అలివేలు విద్యావతి రూ.60 వేలు, మేముద బేగం రూ. 24 వేలు,జ్యోతి రూ. 60 వేలు, రాంరెడ్డి రూ. 55 వేలు,పోలగోని వాణి యాదవ్ రూ. 60 వేలు,బాబు పార్ధసారథి రూ. 57 వేలు,మైలారం నరసింహ గౌడ్ రూ. 42 వేలు ధనవత్ సరిత రూ. 27 వేలు,సంపత్ రూ. 60 వేల చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. కార్యక్రమంలో ఉప్పల్ నియోజవర్గం డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్, విజయ్ కుమార్, కప్పర సాయికిరణ్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బజాజ్ జగన్నాథ్ గౌడ్, ఆకిటి ఆగంరెడ్డి, పసల లుకాస్, భూసం రఘునాథ్ రెడ్డి, గరికే సుధాకర్ పద్మావతి కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ,రామంతపూర్ డివిజన్ వర్కింగ్ వల్లపు శ్రీకాంత్ యాదవ్, కంది శ్రవణ్ రెడ్డి,నెమలి అనిల్, శ్రీకాంత్ రెడ్డి ధర్మేందర్ నాయక్, సతీష్ మాసెట్టి రాఘవేంద్ర, పూజారి హనుమంతు, బాకార అరుణ్, ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలి




- మత్తుకు బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు
- ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ

**ఏటూరు నాగారం, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలని యువత విద్యార్థిని విద్యార్థులు మత్తుకు బానిసలుగా మారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దనీ ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ అన్నారు.ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శభరిష్ ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం డ్రగ్స్, ఫోక్సో చట్టం, సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, డ్రగ్స్ అవగాహన పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం డ్రగ్స్ పై సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రేణుక అధ్యక్షతన విద్యార్థులకు అవగాహన సదస్సు లో ఏఎస్పీ శివం ఉపాధ్యాయ మాట్లాడుతూ డ్రగ్స్ సరఫరా చేయడం వాటిని తీసుకోవడం ద్వారా అనేక నష్టాలు యువత విద్యార్థులు సమస్యలు తెచ్చుకోవడం జరుగుతుందని, యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని,ప్రతి విద్యార్థి చదువుపై దృష్టి సారించాలని సూచించారు. చదువు కోవడం ద్వారా అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి మంచి ఉద్యోగ అవకాశాలు పొందాలని అన్నారు. అంతేకాకుండా చెడు వ్యసనాల అలవాట్లకు,డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు.డ్రగ్స్ సరఫరా చేసిన విక్రయించిన తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం సిఐ.అనుముల శ్రీనివాస్, ఎస్సై.తాజుద్దీన్, ఫారెస్ట్ రేంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్,డాక్టర్ సుమలత,డిగ్రీ కళాశాల అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సిహెచ్ వెంకటయ్య,పోలీస్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి బాటలో బిక్కవోలు

### నిర్మాణ పనులను పరుగులు పెట్టిస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి



**బిక్కవోలు, 10 ఏప్రిల్ (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి మండల ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. వివరాల్లోకెళ్తే బిక్కవోలు మండలం గత ప్రభుత్వ కాలంలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విజయం సాధించిన వాటి నుండి బిక్కవోలు మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా బలభద్రపురంలో 37.37లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లు,40 లక్షల రూపాయలతో నిర్మించబోయే సీసీ రోడ్లకు నిర్మాణానికి శంకస్థాపన,బలభద్రపురంలో ఐటిసి వారి సౌజన్యంతో 6.50 లక్షల రూపాయలతో అభివృద్ధి చేసిన అంగన్వాడీ మోడల్ స్కూల్ రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తొస్సిపూడిలో 10.27 లక్షల రూపాయలతో 4 సీసీ రోడ్లును తొస్సిపూడి లో 10.27 లక్షల రూపాయలతో 4 సీసీ రోడ్లును తొస్సిపూడి లో మరో ప్రక్క20 లక్షల రూపాయలతో నిర్మించబోయే 3 సీసీ రోడ్లు నిర్మాణానికి శంకస్థాపన కాపవరంలో 38.43 లక్షల రూపాయలతో 8 సీసీ రోడ్లును కాపవరం లో మరొక చోట 20.60 లక్షల రూపాయలతో నిర్మించబోయే సీసీ రోడ్డు నిర్మాణానికి శంకస్థాపన పందలపాకలో రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పందలపాకలో 16 ఎకరాల కాలనీలో 65 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తపరిచారు.

## ఎమ్మెల్యే బీర్లకు లారీ అసోసియేషన్ సన్మానం



**ఆలేరు, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** ఆలేరు పట్టణ కేంద్రంలో గురువారం ఆలేరు వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి విచ్చేసిన సందర్భంగా ఆలేరు లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి, వలి గౌరవ అధ్యక్షులు పత్తి వెంకటేష్ చింతకాయల శ్రీనివాస్ వెంకట్ రెడ్డి నరసింహ రాములు అజయ్ ఆసిఫ్,లారీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను ఘనంగా సన్మానించారు. వారికి ఎమ్మెల్యే బీర్ల మాట్లాడుతూ లారీ ట్రాన్స్ పోర్ట్, సమస్యలు ఉన్నచో తీరుస్తామని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ లో వరికొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

## అయ్యప్ప స్వామి రజతోత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్



**రామంతపూర్, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** రామంతపూర్ డివిజన్ లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో రజతోత్సవాలలో భాగంగా పునః ప్రతిష్టాపన కార్యక్రమంలో గురువారం అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహ స్పర్శ దర్శన భాగ్యం లభించిన సందర్భంగా ముఖ్య అతిథిగా రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొందడం జరిగింది. కార్యక్రమంలో మురళీధర్ నాయర్, రేవు నరసింహ కురుమ, వంగాల సంతోష్ గుప్తా, ఊరే నాగేష్ గుప్తా, రాజిరెడ్డి చంద్రారెడ్డి, దయాకర్ రెడ్డి, రామేశ్వర్ గౌడ్, రాజేష్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్ వాడి కేంద్రంలో పోషణ పక్షం



**చిలుకానగర్, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** చిలుకా నగర్ అంగన్ వాడి కేంద్రంలో గురువారం పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏప్రిల్ 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు నిర్వహించే పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా గురువారం చిల్కానగర్ అంగన్వాడి కేంద్రంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఉప్పల్ సెక్టార్ సూపర్వైజర్ వెంకటరమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్షం పక్కాగా అమలుచేస్తూ తల్లీ బిడ్డల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, హ్యాండ్ వాష్ సక్రమంగా చేసుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలకు అవసరమైన సూచనలు సలహాలు ఇచ్చారు. గర్భిణులు, బాలింతలకు పోషక విలువలున్న ఆహార పదార్థాలపై సంపూర్ణ అవగాహన కల్పించారు. ఆశా వర్కర్లు పాల్గొని ఆసుపత్రి డెలివరీ గురించి గర్భిణీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు కవిత చంద్రకళ భువనేశ్వరి దేవి, ఆశా కార్యకర్తలు భాగ్యరేఖ రాజేశ్వరి సరిత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## సాయి ఆలయంలో వైద్య శిబిరం




**అంబర్ పేట్, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** గోల్నాక శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురువారం ఉచిత వైద్య పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన భక్తులకు వైద్య సిబ్బంది ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు కాటం యాదయ్య యాదవ్, ఉపాధ్యక్షుడు రామరాజు, కోశాధికారి సంతోష్ కుమార్, మేనేజర్ గోవిందరాజ్ పాల్గొని ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేర్ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ షాన్ వాజ్ ఖాన్, మేనేజర్ అహ్మద్, వైద్య సిబ్బంది తరుణి శ్రీ, కేసియా తదితరులు పాల్గొని దాదాపు 100 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

### జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు



**మంగపేట, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా మంగపేట మండలం రాజపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీ నరసింహారావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న తరుణంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కె,చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో ఈనెల 27న, వరంగల్ లో జరిగే రజతోత్సవ సభకు మండలంలోని అన్ని గ్రామాలలోని పార్టీ కార్యకర్తలు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి రజితోత్సవ సభను విజయవంతం చేయాలని లక్ష్మణ్ బాబు కోరారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల అధ్యక్షులు కుదుమల లక్ష్మీనారాయణ,మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, జిల్లా నాయకులు తాటి కృష్ణ, నరసింహారావు, ప్రదీప్ బాబు, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, శ్రీనివాసరావు, సుకుమార్,శంకర్, మండల నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య, దంతనపల్లి నరేందర్, అల్లే జనార్ధన్, రాజా సాహెబ్, హుస్సేన్, కర్రీ శ్రీను,శ్యాంబాబు,కైసర్ పాషా, ఏటూరుగారం మండల సోషల్ మీడియా ఇంచార్జ్ జాడి భోజరావు, పూజారి సతీష్ బోడ ప్రసాద్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయండి

### మహనీయుల జయంతోత్సవాల జిల్లా కమిటీ చైర్మన్ రాంచందర్ రావు



**హనుమకొండ, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** ఏప్రిల్ 14 వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతిని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని రాంచందర్ రావు పిలుపు నిచ్చారు. గురువారం హనుమకొండలో మహనీయుల జయంతోత్సవాల జిల్లా కమిటీ ఆద్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమీటీ మరియు డివియంసి సభ్యులు అంకేశ్వరపు రాంచందర్ రావ్,పుట్ట రవి, చుంచు రాజేందర్, బండారి సురేందర్,గద్దల సుకుమార్,రవి ప్రసాద్ లు మాట్లాడుతూ హనుమకొండ పట్టణ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలాంకరణ నిర్వహించిన,అనంతరం అంబేద్కర్ భవన్ లో జయంతి సభ నిర్వహించడం జరుగుతుందని జిల్లాలోని ప్రజలు, ప్రజాసంఘాలు,విద్యార్థి సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, ప్రజా స్వామిక వాధులు, అంబేద్కర్ వాధులు, విద్యార్థులు, మేధావులు, మహిళలు, కార్మికులు కర్షకులు,అధికారులు సకాలంలో హాజరై అంబేద్కర్ 134 వ జయంతిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లు జువ్వాడి కిషన్, ఎర్ర చంద్రమౌళి, కునమళ్ళ అనిత,చిలువేరు సంపత్,బొర్ర సంపూర్ణ తదితరులు పాల్గోన్నారు.


## మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ గా జొన్నల రాంబాబు

### ఘనంగా సత్కరించిన మండల నాయకులు



**దేవీపట్నం, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజవర్గం దేవీపట్నం మండలం నుండి రంపచోడవరం నియోజకవర్గ మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ గా నియమించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్, రంపచోడవరం శాసనసభ్యులు మిరియాల శిరీష, విజయభాస్కర్ లకు దేవీపట్నం తెలుగుదేశం నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు. ఇందుకూరుపేట తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో సన్మాన సభ ఏర్పాటు చేసి జొన్నల రాంబాబుని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మరిశేట్ల వెంకటేశ్వరరావు, రాష్ట్ర రైతు కార్యనిర్వాక కార్యదర్శి, క్లస్టర్ ఇంచార్జి మాగాపు బాబురావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి గొళ్ల చంటిబాబు మాజీ మండల అధ్యక్షులు ముంద్రు మధుసూదన్ రావు, తైలం గంగాధరరావు, నియోజవర్గం మీడియా కోఆర్డినేటర్ కేసవరపు చంద్రకుమార్(పండు), సీనియర్ నాయకులు తుర్రం పెంటన్నదొర,చిక్కాల, భూరయ్య, పల్లపాటి నాగేశ్వరరావు,కోసు కుమారి,కారం పోశమ్మ, మాజీ సర్పంచ్ పిరుగాని ఏసు, మడకం శ్రీనివాస్, ముచ్చు చిన్ని, కీర్తి గంగరాజు, ఇరేటి బ్రహ్మాజీ, మద్దెటి అంజిరెడ్డి,టైలర్ నాని, కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విశాఖలో పార్కింగ్ చేసిన కార్లలో మంటలు



**విశాఖపట్నం, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** విశాఖలోని వి ఎం ఆర్డిఏ పార్కింగ్ లో ఉన్న కార్లలో గురువారం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో మూడు కార్లు ధ్వంసం అయ్యాయి. వెంటనే సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలు అదుపులోనికి తీసుకువచ్చారు. ఈ ఘటనకు సంబంధించి సోషల్ మీడియాలో పలు వీడియోలు వైరల్ అవుతుండగా మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బీర్ల



**ఆలేరు, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ. ప్రతి క్వింటాలకు 500 రూపాయలు బోనస్ ఇస్తుందని. రబీలో ఎండిపోయిన పంట పొలాలకు నష్టపరిహారం ఇస్తామని అందరికీ ఏక కాలంలో పంట రుణమాఫీ చేస్తామని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. రైతులకు పెద్దపీట వేస్తున్న రైతు డిక్లరేషన్ హామీలను నెరవేరుస్తామని రైతులకు పూర్తి సహకారం, అండగా ఉంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం అని బీర్ల ఐలయ్య అన్నారు. ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వారికి రాయితీ రూపకంగా ప్రభుత్వం రైతులకు అన్ని విధాల ఉంటుందని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి. వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్ ఎమ్మార్వో అంజిరెడ్డి ఏఈ శ్రీనివాస్ గౌడ్ ఆలేరు ఎస్సై,కోమండ్ల రజనీకర్ రెడ్డి ఆలేరు వ్యవసాయం మార్కెట్ కమిటీ సీఈవో టీపీసీసీ కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి ఎల్లంల సంజీవరెడ్డి ఆలేరు వ్యవసాయ మార్కెట్,కమిటీ డైరెక్టర్లు ఎగిడి యాదగిరి, చిలువేరి బాలరాజు గౌడ్ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు జాలపు వనజ రెడ్డి విఠల్ నాయక్ చిలుకు కిష్టయ్య దూసరి ఆంజనేయులు ఆలేరు మాజీ ఎంపీపీ గంధ మల్ల అశోక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్ ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దూసరి మురళి గౌడ్ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బండ పర్వతాలు వస్పరిస్వామి ఎన్.పి.ఎం.ఇన్చార్జి యూత్ కాంగ్రెస్ నాయకులు కంతినాగరాజు. రైతులు ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పోషణ పక్షం విజయవంతం చేయాలి

### ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

### గోడ పత్రికల ఆవిష్కరణలో కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** పోషకాహార ప్రాముఖ్యతపై ఈనెల 22 తేదీ వరకు నిర్వహించనున్న పోషణ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.గురువారం తన ఛాంబర్లో జిల్లా పోషణ పక్షం గోడ పత్రికలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోషణ పక్షం-2025 కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈ నెల 8 నుండి 22 వరకు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో వివిధ శాఖల సమన్వయం తోఅంగన్వాడి కేంద్రం, ప్రాజెక్ట్, జిల్లా స్థాయిలో (4) రకాల ప్రతి పాదిత నేపద్యాలు,మొదట లబ్దిదారుల మాడ్యూల్ ను ప్రజాదరణ పెంపొందించడం, పిల్లల్లో ఊభకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి పైన వివిధ రకాలైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అందులో భాగంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. అంతేకాకుండా ములుగు జిల్లా వ్యాప్తం గా ఉన్న నాలుగు ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ పరిధిలోగల 640 అంగన్వాడి కేంద్రంలలో ఆరు సంవత్సరంల లోపు చిన్నారులలో గర్భిణులు, బాలింతలలో పోశాకాహర లోపంతో భాధ పడుతున్న వారిని గుర్తించి అంగన్వాడి కేంద్రాల ద్వార అందిస్తున్న పోషకాహారం ఇతర సేవలను పూర్తిగా వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మహేందర్ జి, జిల్లా సంక్షేమ అధికారిణి శిరీష, డిఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు, డిపిఆర్ఓ రఫీక్, తహసీల్దార్ విజయ భాస్కర్, సూపర్ వైజర్స్, పోషణ్ అభియాన్ కో ఆర్డినేటర్స్, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ దీక్షాపరులకు అన్నదానం

### అన్న ప్రసాదర వితరణ చేసిన జయపాల్ రెడ్డి



**కరీంనగర్, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** కరీంనగర్ పట్టణంలోని కొత్తపల్లి వార్డులో గల మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి గెస్ట్ హౌస్ లో కొత్త జయపాల్ రెడ్డి సహకారంతో మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ డి సంపత్ ఆధ్వర్యంలో ఈనెల 12వ తారీకు చిన్న హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గురువారం నుంచి జయంతి వరకు హనుమాన్ దీక్ష మాలదారులకు, బిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కొత్త జయపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై హనుమాన్ చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి, స్వాములకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా కొత్త జయపాల్ రెడ్డి మాట్లాడుతూ హనుమాన్ దీక్ష మాలదారులకు అన్న ప్రసాద వితరణ చేయడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్టు తెలిపారు. నేటి నుండి చిన్న హనుమాన్ జయంతి వరకు అన్నప్రసాద కార్యక్రమం ఉంటుందని దీనిని హనుమాన్ మాల దీక్ష పరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గురువారం సుమారు 300 మంది అంజన్న స్వాములకు అన్న ప్రసాదం అందించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా మాజీ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ డి. సంపత్ మాట్లాడుతూ హనుమాన్ మాల దీక్షపరులకు అన్నదానం చేసేందుకు సంకల్పించి మొదటగా కొత్త జయపాల్ రెడ్డిని సంప్రదించగా వారు వెంటనే అంగీకరించి వారి సహకారం అందించారని, కొత్త జయపాల్ రెడ్డికి, ఆ అంజన్న కృపా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా వారితోపాటు, మాజీ ఎమ్మెల్సీ సంతోష్ కుమార్, అన్నమనేని రాంప్రసాదరావు, ఆది వివేక్, చల్ల హరి శంకర్, అయ్యప్ప మహా పాదయాత్ర గురు స్వామి గడప నాగరాజు, బిఆర్ఎస్ నాయకులు ఎం.ఏ కరీంల సహకారంతో ఇక్కడ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. అదేవిధంగా వచ్చే పెద్ద హనుమాన్ జయంతిని పురస్కరించుకొని, జయంతి వేడుకకు 21 రోజుల ముందు నుండి అన్నప్రసాద కార్యక్రమం ఇక్కడ ఏర్పాటు చేయబోతున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్త జయపాల్ రెడ్డితో పాటు, డి.సంపత్, బ్రహ్మం, నల్ల ఆదిరెడ్డి, శ్రీను,విజయ్,శివ, ఎడవెల్లి కుమార్ తో పాటు జయపాల్ మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

# కోర్లకుంట గ్రామంలో సీసీ రోడ్డు ప్రారంభం

### అభివృద్ధి దిశగా మరో అడుగు: ఎమ్మెల్యే అరవ శ్రీధర్




**ఓబులవారిపల్లి, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులువారిపల్లి మండలం కోర్లకుంట గ్రామంలో నిర్మితమైన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, ప్రభుత్వ విప్, శాసనసభ్యులు అరవ శ్రీధర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.స్థానిక ప్రజలు నేతలకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామానికి మెరుగైన రహదారి సదుపాయం అందించడం మా ముఖ్య కర్తవ్యం. రోడ్లు మెరుగుపడితే ప్రజల జీవన నాణ్యత పెరుగుతుంది. కోర్లంకుంట రోడ్డు పనులు పూర్తవడం వల్ల రాకపోకలు సులభతరం అవుతాయి, ఇది ప్రజల జీవితాల్లో మార్పుకు నాంది అవుతుందన్నారు. ఈ సందర్భంగా అరవ శ్రీధర్ మాట్లాడుతూ ప్రజల అవసరాల్ని గుర్తించి ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం నిస్వార్థంగా కృషి చేస్తోంది. రోడ్డు డెవలప్మెంట్ గ్రామ అభివృద్ధికి దారితీయడం ఖాయమని పేర్కొన్నారు. ప్రతి పల్లెలో ప్రజల అవసరాలను తీర్చే విధంగా ప్రభుత్వ సేవలు సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకుంటోంది కూటమి ప్రభుత్వం. రోడ్లు, నీటి సరఫరా, విద్యుత్, ఆరోగ్యం, ఉపాధి వంటి రంగాల్లో గ్రామాలు ప్రగతిపథంలో సాగేలా మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తోంది. ఇది పల్లెల ప్రగతికి బలమైన పునాది అవుతోంది. ప్రధానంగా రైల్వే కోడూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ




**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** మాదాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్ లో సురేష్ నాయక్ జ్ఞాపకార్థం సురేష్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత నగేష్ నాయక్ ఆద్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రం ఎంబీసి చైర్మన్ జేరిపేటి జైపాల్ తో కలిసి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం చల్లని మజ్జిగను కాలనీ వాసులకు, బాటసారులకు అందచేశారు. ఈ సందర్భంగా పిఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ వేసవి కాలంలో చలివేంద్రం ఏర్పాటు చేసుకోవడం చాలా అభినదించదగ్గ విషయం అని, నగరంలో రోజు రోజుకూ ఎండలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ప్రజలు ఎండలకు నీళ్లకు ఇబ్బంది పడకుండా ఉండటానికి ఈ చలివేంద్రం దాహార్తిని తీర్చడానికి ఉపయోగ పడుతుందని, చలివేంద్రంను ఏర్పాటు చేయడం చాలా అభినదించదగ్గ విషయం అని, చలివేంద్రాలు ప్రజల దాహాన్ని తీర్చడానికి ఎంతో దోహద పడుతాయని, బాటసారులు ,వాహనదారుల దాహాన్ని తీరుస్తాయి అని,ప్రజలందరూ ఉపయోగించుకోవాలని .చలి వేంద్రాలు ఏర్పాటు చేయడం మంచికార్యక్రమం అని, ప్రజలకు ఉపయోగపడేలా ఇలాంటి చలి వేంద్రలు ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమం అని ఈసందర్భంగా చలి వేంద్రం ఏర్పాటు చేసిన నిర్వాహకులను సురేష్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బోలెద్దు పాలెంలో పల్లెకు పోదాం కార్యక్రమం




**కోరుకొండ, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** కోరుకొండ మండలం బుల్లెద్దు పాలెం గ్రామంలో భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు పల్లెకు పోదాం కార్యక్రమం గురువారం బిజెపి మండల అధ్యక్షులు అడపా సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వం లో సుభిక్షంగా పరిపాలన జరుగుతుందని. 10 సంవత్సరాల కాలంలో ప్రజల జీవన పరిణామాలు పెరిగాయని పేర్కొన్నారు. ఈ జిల్లాలో విద్యాధికులు, మేధావులు, ఉన్నారని తూర్పుగోదావరి జిల్లా దేశానికి ఒక ఆదర్శవంతమైన జిల్లా అని అన్నారు. కార్యకర్తలను పరామర్శించారు. స్థానిక రచ్చబండ వద్ద పల్లెకి పోదాం కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా స్థానిక హై స్కూల్ ని సందర్శించి విద్యార్థులు ఉపాధ్యాయులతో మాట్లాడారు. అలాగే విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.

## ఘనంగా బిఆర్ఎస్ 25 వసంతాల వేడుకలు

### శేర్లింగంపల్లిలో బిఆర్ఎస్ నేతల సన్నాహక సమావేశం

### మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయి బాబా






**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** ఘనంగా బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాల వేడుకలు అందుకు సన్నాహకంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశం శేరిలింగంపల్లి నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, వివేకానంద నగర్ కార్పొరేటర్ రోజా దేవి ఆధ్వర్యంలో మియాపూర్ లోని అతిధి ఫంక్షన్ హాల్ లో గురువారం నిర్వహిచారు. అంతరం వారు సాయిబాబా, రోజా దేవి మాట్లాడుతూ ఏప్రిల్ 27 న జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను ప్రతి డివిజన్ నుండి ముఖ్య నాయకులు,ప్రతి కార్యకర్త సభను విజయవంతం చేయడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మారబోయిన రవి యాదవ్,పురుషోత్తం యాదవ్, మిద్దేల మల్లా రెడ్డి, హరీష్ రావు, రవీందర్ యాదవ్,బాబు మోహన్ మల్లేష్, శ్రీకాంత్, శ్రీనివాస్ గౌడ్, రామకృష్ణ, శేఖర్ గౌడ్, బిఎస్ఎన్ కిరణ్ యాదవ్, రోజా, శ్రీనివాస్, బాబూమియా, జమీర్ సలీం, భద్రయ్య, సతీష్ రావు, అలాఉద్దీన్ పటేల్, రాములు, పెద్ద భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**ధర్మపురి, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారంలో పేకాట స్థావరంపై పోలీసులు గురువారం దాడి చేశారు.ధర్మారం మండల కేంద్రంలోని గణేష్ నగర్ లో పేకాట ఆడుతున్న స్థావరంపై దాడి చేసి వారి వద్ద నుండి 24,900 రూపాయల నగదును స్వాధీనం చేసుకుని, నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శీలం లక్ష్మణ్ తెలిపారు. నలుగురిలో ఒక వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలిపారు. చాకచక్యంగా వ్యవహరించి పేకాట రాయుళ్లను పట్టుకున్న ఏఎస్ఐ అబ్దుల్ జలీల్,హెడ్ కానిస్టేబుల్ జి.భూమయ్య, కానిస్టేబుళ్లు మధుసూదన్ రెడ్డి,రజినీకాంత్, నరేందర్ లను ఎస్ఐ లక్ష్మణ్ అభినందించారు.

## బృందావన్ కాలువ సర్వేను అడ్డుకున్న గ్రామస్తులు



**మోత్కూరు, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** మండలంలోని పాటిమట్ల గ్రామంలో గురువారం ఇరిగేషన్ అధికారులు బృందావన్ కాలువ సర్వే చేస్తుండగా గ్రామస్తులు అడ్డుకొని సర్వేను నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు చల్ల స్వామి,చల్లా లక్ష్మి లు మాట్లాడుతూ కోట్లు విలువ చేసే భూమిలో నుండి బృందావన కాలువను తీయడం సరైనది కాదని, గతంలో కూడా ఇలాగే సర్వే నిర్వహిస్తే గ్రామస్తులంతా మాకు అన్యాయం జరుగుతుందని అడ్డుకోవడం జరిగిందన్నారు. ఇప్పుడు కొంతమంది రాజకీయ నాయకులు అండదండలతో మళ్లీ సర్వే నిర్వహిస్తున్నారని మాకు ఉన్నది ఒకటీ అర ఎకరం భూమి లో కాల్వకు ఇస్తే మాకు ఏమి మిగులుతుందని మా పిల్లలతో మేము ఎలా బతకాలి అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ వర్క్ ఇన్-స్పెక్టర్ వెంకటరమణయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశానుసారమే మేము సర్వే నిర్వహిస్తున్నామని ఇది ప్రారంభం మాత్రమే అని రైతులు ఎవరు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ మండల సర్వే సర్వీస్ సుష్మ,ఆర్ఐ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# తీర్థం గ్రామంలో బస్సు సర్వీసు ప్రారంభం

**130 మంది లబ్ధిదారులకు ఇంటి స్థలాలు అందజేత**

**పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి**





**పలమనేరు, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలం తీర్థం గ్రామంలో నూతన బస్సు సర్వీసును పలమనేరు శాసనసభ్యులు అమరనాథరెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా తీర్థం గ్రామ పంచాయతీలోని 130 మంది లబ్ధిదారులకు ఇంటి నివేశస్థల పట్టాలను పంపిణీ చేశారు. ప్రజలు ఆర్టీసీని ఆదరించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలమనేరు డిపో మేనేజర్ స్వామి, అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మీనారాయణ, తహసిల్దారు మాధవరాజు, మండల పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి లతో పాటు తీర్థం పంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెడికేర్ ను సందర్శించిన సిపిఐ నారయణ

**జనరిక్ మందులకు ఆదరణ పెరగాలి**



**తిరుపతి, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** తిరుపతి తిలక్ రోడ్డులో గల ఎస్.ఎస్.బి.మెడికేర్ సంస్థను సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు డాక్టర్ కె.నారయణ సందర్శించిన్నారువారికి ఎస్ ఎస్ బి మెడికేర్ అధినేత కె.వి.చౌదరి, లోకేష్ చౌదరి స్వాగతం పలికి, దుశ్యాలువాల తో సన్మానించారు. ఈ సంధర్భంగా నారయణ మందుల షాపు వివరాలు అడిగి తెలుసు కున్నారు. తగ్గింపు(డిస్కౌంట్) ధరలతో ప్రజలకు సేవచేయడం మంచిదే, అదేవిధముగా జనరిక్ మందులు మరింత తక్కువ ధరలకు ప్రజలకు అందజేయాలని సూచించారు. జనరిక్ మందుల ప్రభుత్వం ఆదరించాలని కోరారు. పేదలకు జనరిక్ మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. అన్ని మెడికల్ షాపుల్లో జనరిక్ మందులు. ఎస్ బి బి కేర్ మెడికల్ లో సామాన్య మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ధరలు ఉన్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు హాజరయ్యారు.

# రేషన్ దుకాణంలో మోడీ ప్రభుత్వ చిత్రపటం




**మోత్కూరు, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** మోడీ ప్రభుత్వం అందరికీ ఆహారం పౌష్టిక సమాజం, ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా వన్ నేషన్ - వన్ రేషన్ పథకం కింద కరోనా కష్టకాలం నుండి ప్రతి నిరుపేద కుటుంబాలకు ఉచిత రేషన్ బియ్యాన్ని అందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని బిజెపి మండల కార్యదర్శి గుంటి సతీష్ మోత్కూరు మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో రేషన్ దుకాణంలో మోడీ చిత్రపటాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టిన ప్రతి పేద కుటుంబానికి 6 కేజీల సన్నబియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నామని కాంగ్రెస్ నాయకులు హడావిడి చేస్తున్నారు. కానీ ప్రతి వ్యక్తికి 6 కేజీలు ఇస్తున్న సన్న బియ్యంలో 5 కేజీలు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద ప్రతి నిరుపేద కుటుంబానికి పౌష్టిక ఆహారం అందజేయాలన్న దృఢ సంకల్పంతో మోడీ ఈ మహత్తర పథకాన్ని చేపట్టారు.కాబట్టి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పే మాయమాటలకు మోసపోవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో మామిడి కిషన్ రావు,నాయిని ఉపేందర్, సుతారపు వెంకన్న,మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన పబ్లిక్ హెల్త్ ఎస్ఈ



**మోత్కూరు, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** మున్సిపాలిటీ పరిధిలో అమృత్ 2.0 ద్వారా మంజూరైన నిధులతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్మాణం చేస్తున్న మంచినీటి సరఫరా ట్యాంక్ ను, మున్సిపాలిటీలో పూర్తిచేసిన రోడ్డు నిర్మాణం పనులను అదేవిధంగా కల్వర్టు నిర్మాణం పనులను గురువారం పబ్లిక్ హెల్త్ ఎస్ఈ వెంకటేశ్వర్లు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్ఈ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అమృత్ 2.0 పథకం ద్వారా నిర్మాణం చేస్తున్న మంచినీటి సరఫరా ట్యాంక్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.సతీష్ కుమార్,డి.ఈ.ఈ మనోహర, ఏ.ఈ సురేష్, మేనేజర్ ప్రభాకర్, శ్రావణ్, నాయకులు గుర్రం లక్ష్మీనరసింహ రెడ్డి,బి. వెంకటయ్య, కే.శ్రీనివాస్, ఎల్.వేణు తదితరులు పాల్గొన్నారు.

# లింగాల గణపురంలో బీరప్ప దేవాలయ భూమి పూజ

**హాజరైన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల**



**లింగాల గణపురం, మండల ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** లింగాల గణపురం మండలం నెల్లుట్ల గ్రామంలో బీరప్ప కామరతి అక్క మహంకాళి దేవాలయం భూమి పూజ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. ఈ సందర్భంగా కురుమ కులస్తులు శాలువతో సన్మానించి స్వాగతం పలికారు. డొల్ల చప్పులతో ఒగ్గు కళాకారు మధ్య భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ గురువారం నెల్లుట్ల గ్రామంలో బీరప్ప దేవాలయ భూమి పూజ కార్యక్రమానికి ఆహ్వానించి నందుకు కురుమ కులస్తులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో పండుగ వాతావరణంలా ఉన్నదని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. కురుమ కులస్తులందరూ ఐక్యంగా ఉండాలని రాజకీయ ఆర్థిక సామాజిక విద్యా రంగాలో ముందుకెళ్లాలని వ్యవసాయాన్ని, గొర్రెలను వృత్తిగా నమ్ముకుని జీవనం సాగిస్తున్న కురుమ కులస్తులను ప్రభుత్వం వారిని గుర్తించి అన్ని విధాల ఆదుకోనేలా ప్రభుత్వ, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. స్థానిక సంస్థఎన్నికల్లో జడ్పిటిసి సర్పంచి, ఎంపీటీసీ ఎన్నికల్లో గెలుపొందాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు కంచి రాములు చేవెల్ సంపత్ లింగాల కురుమ సంఘం నాయకులు,మాజీ ఎంపీటీసీ చౌదర్పల్లి శేఖర్ మండల కేంద్రంలోని కురుమ సంఘం నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గోకారంలో బిజెపి గావ్ చలో ప్రారంభం




**వలిగొండఎ ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం పరిధిలోని భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా గురువారం గోకారం గ్రామంలో బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో గావ్ చేలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్, రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్ హాజరై గ్రామంలో ర్యాలీగా బయల్దేరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, తదుపరి అంగన్వాడి కేంద్రం, పాఠశాల సందర్శన, బ్యాంకు అధికారులతో మాట్లాడి ప్రభుత్వ పథకాలను ప్రజలకు త్వరగా మంజూరు చేయాలని అన్నారు.ఆ తరువాత గ్రామంలోని కార్యకర్తలతో బూత్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించి పార్టీ కార్యక్రమాలను, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలని, అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో ఎక్కువ సంఖ్యలో స్థానాలు గెలవాలని కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుని ఆదేశానుసారం అందరం కష్టపడి పని చేస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి, కార్యక్రమం కన్వీనర్,కో కన్వీనర్లు దంతూరి సత్తయ్య, కందుల తానేష్, జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, బచ్చు శ్రీనివాస్, మంద నరసింహ, మండల నాయకులు లోడే లింగస్వామి, మారోజు అనిల్, వెంకటేశం, నాగరాజు, రామచంద్రం, రాధా రఘు మల్లేష్, బై రు మల్లేష్, పబ్బురమేష్, శ్రీశైలం, కృష్ణ, స్వామి, వెంకటేశం, శ్రీనివాస్, నరేష్ తదితర మహిళా కార్యకర్తలు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సభను విజయవంతం చేయండి

**మున్సిపల్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్**



**మేడ్చల్, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** మేడ్చల్ పట్టణంలోని బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో గురువారం మేడ్చల్ మున్సిపల్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్ అధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపల్, మేడ్చల్ మండల పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈ ఈ సందర్భంగా భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ రజతోత్సవ సభ నేపద్యంలో ఈ నెల 14న మేడ్చల్ నియోజకవర్గ పార్టీ సన్నాహక సభ అలియాబాద్ లో నిర్వహిస్తున్నందున సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొననున్నారని, కావున ఈ సమావేశాన్ని మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలతో పాటు మేడ్చల్ మండలంలోని అన్ని గ్రామాల నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున సన్నాహక సమావేశానికి తరలివెళ్లాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతీ నాయకుడు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనేలా కృషి చేయాలని, మేడ్చల్ పట్టణం నుండి ర్యాలీగా తరలి వెళ్ళాలని తెలిపారు. ఈ సమావేశంలో మేడ్చల్ మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్,మండల పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, గుండ్లపోచంపల్లి మున్సిపల్ అధ్యక్షులు సంజీవ గౌడ్,యూత్ అధ్యక్షులు హరత్ రెడ్డి,సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మల్లికార్జున్ స్వామి, వీరభద్రారెడ్డి, రాజమల్లారెడ్డి, వసంత,రాగజ్యోతి, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, పార్టీ అధ్యక్షులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ అంగన్వాడిలో పోషణ పక్వాడ



**వలిగొండ, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలో గర్భిణిలకు మొదటి వెయ్యి రోజులు ఎంతో ముఖ్యమని ఐసిడిఎస్ వలిగొండ సెక్టర్ సూపర్వైజర్ గోద ధనమ్మ అన్నారు. పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా వలిగొండ మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం-2లో అంగన్వాడీ టీచర్ గునుగుంట్ల బాల విజయ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. స్త్రీ తాను గర్భిణీ అని తెలిసినప్పటి నుంచి పుట్టిన బిడ్డ రెండేళ్ల వయస్సు వచ్చే సమయాన్ని మొదటి 1000 రోజులు అంటారన్నారు. ఈ సమయంలో గర్భిణిలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రతపై వివరించారు. బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని, ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోషణ పంచ సూత్రాలు హ్యాండ్ వాష్, శానిటేషన్, డయేరియా, రక్తహీనత వెయ్యి రోజులు యోగ ప్రాముఖ్యత కౌమారదశ,ఆయుష్ పద్ధతుల ద్వారా ఆరోగ్యకరమైన జీవితం, రక్తహీనత పెరుగుదల, పర్యవేక్షణ పరిసరాల పరిశుభ్రత, తక్కువ ధరలు ఎక్కువ పోషక విలువలు ఉండే రాగులు, సజ్జలు, సాధులు, కొర్రలు, జొన్నలు, కరివేపాకు, చిరుధాన్యాల పైన అవగాహన కల్పించారు. రోజు ఆహారంలో వీటిని తీసుకోవాలని తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా షహీన్, తల్లులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

# పశువుల మందులు.. రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉండాలి

## త్వరలో కొత్తగా వెటర్నరీ డిస్పెన్సరీల ఏర్పాటు



**కోరుకొండ, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** పాడి రైతులు ఎలాంటి ఇబ్బందులూ పడకుండా పశువులకు మందులు రైతు సేవా కేంద్రాల్లో పశు సంవర్ధక శాఖ సహాయకుల వద్ద అందుబాటులో ఉంచాలని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆదేశించారు. పశు సంవర్ధక శాఖ అధికారులతో ఆయన గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు సవ్యంగా మందులు ఇవ్వడానికి ఆర్ ఎస్ కె లలో అందుబాటులో ఉండటం లేదని తన దృష్టికి వచ్చిందని, మందులు లభ్యమయ్యేలా చూడాలని ఆయన ఆదేశించారు.విత్తనాలు సరఫరా, దాణా, వ్యాక్సిన్సు, తదితర అంశాలపై ఆయన సమీక్షిస్తూ పాడి రైతులకు సహకారిగా ఉండేలాగా అధికారులు కృషి చేయాలని అన్నారు. కొత్తగా వెటర్నరీ డిస్పెన్సరీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తోకాడ, నరేంద్రపురం గ్రామాల్లో ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన అన్నారు. సేలేజి, టి.ఎం.ఆర్. సరఫరాల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్ రావు, ఏడీలు వి ఏ ఎస్ లు పాల్గొన్నారు.





సుప్రభాత సేవలో తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్, దూసరి శ్రీనివాస్ గౌడ్ తదితరులు.

*-అంబర్ పేట, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):*

# దాతర్ పల్లిలో సన్న బియ్యం పంపిణీ

**తూప్రాన్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి**



**తూప్రాన్, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** తూప్రాన్ మండలం దాతర్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం కార్యక్రమం తూప్రాన్ మండల పార్టీ అధ్యక్షులు ఉమన్నగారి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో సంబంధిత చౌకధర దుకాణంలో దిగ్విజయంగా కొన సాగించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిరకాల కోరిక పేదోడికి సన్న బియ్యం తినిపించాలన్న దృఢమైన సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందుకు గాను గ్రామంలోని ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారని మండల పార్టీ అధ్యక్షులు ఉమ్మన్న గారి భాస్కర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు, అంతేకాకుండా దాతర్ పల్లి గ్రామం చౌరస్తాలో ఏర్పాటుచేసిన స్తంభాలకు ట్యూబ్ లైట్ లను బిగించి ప్రారంభించారు.బ్లాక్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు గుండ్రెడ్డిపల్లి కృష్ణారెడ్డి ఇస్లాంపూర్ తిరుపతిరెడ్డి శ్రీరాములు నాగులపల్లి సత్యనారాయణ దాతర్పల్లి లక్ష్మణ్ రామ్ రెడ్డి కృష్ణ యాదిరెడ్డి, రాములు, ఆంజనేయులు, రమేష్, స్వామి, మహేష్ తదితర నాయకులు ఇందులో పాల్గొని విజయవంతం చేశారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**కోరుకొండ, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** నేటి ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు 33/11కేవీ నరసాపురం సబ్ స్టేషన్ మరమత్తులు నిమిత్తం సరఫరాను నిలుపుదల చేయబడును అని గదరాడ, నరసాపురం గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగునని కావున విద్యుత్ వినియోగదారులకు కలిగే అసౌకర్యాన్ని గమనించి డిపార్ట్ మెంట్ వారికి సహకరించ వలసినదిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ ఏపీ ఈపీడీసీఎల్ దాట్ల శ్రీధర్ వర్మ తెలియజేశారు.

# వరంగల్ లో నేడు జాబ్ మేళా

**యువత సద్వినియోగం చేసుకోవాలని**

**మంత్రి కొండా సురేఖ పిలుపు**



**వరంగల్, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రిగా తాను ప్రత్యేక చొరవ తీసుకొని ఏప్రిల్ 11న వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ యువకులకు టాస్క్ వారి సౌజన్యంతో జాబ్ మేళా శుక్రవారం జరగనుంది. వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సురేఖ సూచించారు. ఈ మేరకు మంత్రి సురేఖ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. వరంగల్ జిల్లా యువతీ యువకులందరూ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని తమ పేరును నమోదు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరారు. నిర్వాహకులు విడుదల చేసిన పోస్టరులో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు ఎన్ రోల్ చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలన్నారు. శుక్రవారం ఉదయం 9:30 గంటల నుండి వరంగల్ లోని ఎంకే నాయుడు హెూటల్స్ కన్వెన్షన్ లో ప్రారంభం అవుతుందని మంత్రి గుర్తు చేశారు.

# నేవూరిని పరామర్శించిన బిఆర్ఎస్ నేత



**మోత్కూరు, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** మండలంలోని దాచారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేంద్ర తల్లి నేవూరి పిచ్చమ్మ వారం రోజుల క్రితం మరణించగా బిఆర్ఎస్ నాయకులు గురువారం ఆయన ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి వారి తల్లి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్,బూడిద బిక్షమయ్య గౌడ్,కంచర్ల భూపాల్ రెడ్డి,పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి,రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ జడ్పీ చైర్మన్ లు ఎలిమినేటి సందీప్ రెడ్డి, దీపికా రెడ్డి,రేగటి మల్లికార్జున్ రెడ్డి,రచ్చ లక్ష్మీనర్సింహా రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు పోన్నబోయిన రమేష్,మాజీ మార్కెట్ చైర్మన్ లు చిప్పలపల్లి మహేంద్రనాథ్, కొంతం యాకూబ్ రెడ్డి,నాయకులు కొండ సోమల్లు,దాసరి తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## 32వ డివిజన్ లో బొడ్రాయి ఉత్సవాలు

### హాజరైన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**వరంగల్, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** వరంగల్ తూర్పు లో 32 డివిజన్లో బొడ్రాయి ప్రథమ వార్షిక మహెూత్సవానికి హాజరైన వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ మొక్కలు తీర్చుకొని పూజల్లో పాల్గొన్నారు అనంతరం బొడ్రాయి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే నరేందర్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గోల్డ్ రేట్ కమిటీ సభ్యులు శ్రీను యాదగిరి ఉపేందర్, 32వ డివిజన్ అధ్యక్షులు పొగాకు సందీప్, మాజీ కూడా డైరెక్టర్ మోడం ప్రవీణ్ మాజీ ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు యువజన నాయకులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

### పెబ్బేరు ఎస్ఐ యుగేందర్ రెడ్డి



**పెబ్బేరు, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందయమని పెబ్బేరు ఎస్ఐ యుగేందర్ రెడ్డి అన్నారు. గురువారం అదర్శ వాకర్స్ క్లబ్ సభ్యులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఎస్ఐ యుగేందర్ రెడ్డి,పలువురు నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన అదర్శ వాకర్స్ క్లబ్ సభ్యులను అభినందిస్తున్నట్లు చెప్పారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని వారు అన్నారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ రోజా,పంచాయతీ కార్యదర్శి మల్లయ్య,పుల్లూరు వెంకటేశ్వర్ రెడ్డి, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## మనోహరాబాద్ లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం



**మనోహరాబాద్, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** మనోహరాబాద్ మండల కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ శ్రేణులు దిగ్విజయంగా నిర్వహించినారు, తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు చిట్కుల మైపాల్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు, ప్రతి పేదవానికి పూరి గుడిసేలో నివసించే ప్రజలకు సన్న బియ్యం తినిపించే అవకాశాన్ని కల్పించడమే లక్ష్యంగా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, యూత్ తూప్రాన్ యూత్ అధ్యక్షులు శశిభూషణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కావేరి వెంకటరెడ్డి, రఘుపతి, అధ్యక్షులు నవీన్ ముదిరాజ్, మండల మైనార్టీ అధ్యక్షులు జావిద్ పాషా, సంతోష్ పంతులు, నరసింహచారి, నాగరాజ్ గౌడ్, అనిల్ రెడ్డి, ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు మాజీ ధర్మేందర్, సత్యనారాయణ, ఇర్ఫాన్, నాగరాజ్ యాదవ్, రమేష్, బలరాం నరసింహులు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మామిడి పండ్ల విక్రయాలను పరిశీలించిన ఏఎంసి చైర్మన్



**అబ్దుల్లాపూర్ మెట్, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** మామిడి సీజన్ నేపథ్యంలో బాటసింగారం పండ్ల మార్కెట్ లో మామిడి పండ్ల క్రయ విక్రయాలను గురువారం గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి పాలకవర్గం సభ్యులు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మార్కెట్ కి వచ్చే మామిడి రైతులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, రైతులకు గిట్టుబాటు ధర అందించడంలో ముందుంటామని అన్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మామిడి దిగుబడి అధికంగా ఉందని మార్కెట్ కి వచ్చే రైతులకు అన్ని రకాల సదుపాయాలు కలిపిస్తున్నామని రైతుల ప్రయోజనాలే మాకు ముఖ్యమని అన్నారు. రోజుకు 800 వాహనాలు మార్కెట్ కి వస్తున్న తరుణంలో ట్రాఫిక్ కి ఇబ్బంది కలగాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాస్కర చారి, పాలకవర్గం సభ్యులు బండి మధుసూదన్ రావు, దోమలపల్లి అంజయ్య, నవరాజ్, మెగావత్ గణేష్ నాయక్, రఘుపతి రెడ్డి, మేకం లక్ష్మి, గోవర్ధన్ రెడ్డి, మచ్చేందర్ రెడ్డి, నరసింహ ఎండీ ఇబ్రహీం, మార్కెట్ కార్యదర్శి, శ్రీనివాస్, హర్ష, విజయ్, మురళి, శ్రీను, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# చెవన్నా కార్యకర్తలను నిండా ముంచి.. బెంగళూరుకి మకాం మార్చావు

- తెలుగుదేశం పార్టీ వ్యవహారాలలో తల దూర్చకు
- మా మధ్య కలహాలు ఉంటే పరిష్కరించుకుంటాం
- జడ్పిటిసి కుటుంబానికి పూర్తిస్థాయిలో గౌరవం కల్పిస్తున్నాం
- టిడిపి పై అసత్య ఆరోపణలు, విభేదాలు సృష్టించడం మానుకోవాలి



**చంద్రగిరి, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం స్థానిక టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశం టిడిపి నాయకులు గురువారం నిర్వహించారు. సమావేశానికి టిడిపి మండల అధ్యక్షుడు బోయపాటి నాగరాజు నాయుడు, టిడిపి నాయకుడు టి.జె.ప్రవీణ్ కుమార్,కార్యదర్శి పల్గుణ కుమార్, పట్టణ అధ్యక్షుడు దేవరింటి మోహన చౌదరి,గోకుల్,రంజిత్ లు విచ్చేశారు. ఈ సందర్భంగా టిడిపి నేత ఈశ్వర్ చౌదరి మాట్లాడుతూ పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి భర్త టిడిపి నాయకుడు నంగా బాబు రెడ్డి కుమారుని పై దాడి చేసి,బట్టలు చింపి,కారు అద్దాలు పగలగొట్టారని, పోలీసు స్టేషన్ కు తీసుకెళ్లి లాఠీలకు పని కల్పించారని మాజీ ఎమ్మెల్యే తన బ్లూ మీడియా వారి సోషల్ మీడియాలో వ్రాసిన కథనం పూర్తిగా అవాస్తవం అని టిడిపి నాయకుడు ఈశ్వర్ చౌదరి మీడియా సమావేశంలో ఖండించారు.అయ్యా చెవిరెడ్డి దాడి చేయడం నువ్వు చూసావా, నీ కార్యకర్తలు చూశారా,నీ దగ్గర ఏం ఆధారాలు ఉన్నాయి. మేము జడ్పిటిసి భర్త నంగా బాబురెడ్డి పార్టీ వ్యవహారాల గురించి ఇరంగారిపల్లి సమీపంలో మా వ్యాపార స్థలం వద్ద చర్చించుకోవడం జరిగింది. అంతేతప్ప ఎలాంటి గొడవ జరగ లేదని పేర్కొన్నారు. మేమందరం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులం.ఏదైనా సమస్యలు ఉంటే సమావేశమై పరిష్కారం చేసుకుంటాం.అంతే తప్ప ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం మా సంస్కృతి కాదు.మా పార్టీ విధానం కాదు. మాది క్రమశిక్షణ గల పార్టీ.మీ పార్టీలో ఉండే విష సంస్కృతి మా తెలుగు దేశం పార్టీలో లేదు.మీ పార్టీలోని నియంత్రత్వ ధోరణి,మీ నైజం నచ్చకనే జెడ్పిటిసి టిడిపి పార్టీలో చేరారు.మా నాయకుడు పులివర్తి నాని,మా నాయకురాలు పులివర్తి సుధా రెడ్డి, మా యువ నాయకుడు పులివర్తి వినీల్ బాబు,మా కార్యకర్తలు జడ్పీటీసీ పద్మజా రెడ్డి కుటుంబానికి సముచిత స్థానం గౌరవం ఇస్తున్నారని అన్నారు.మేమందరం ఐకమత్యంగా పార్టీ అభివృద్ధికి, పాకాల మండల అభివృద్ధికి కృషి చేస్తున్నాము.జడ్పిటిసి సైతం తన నిధులను మండల అభివృద్ధికి వినియోగిస్తున్నారు.చెవన్నా... అసలు మా పార్టీ గురించి నీకెందుకు మీ పార్టీ పరిస్థితి చూసుకో,మీ కార్యకర్తలు దిక్కులేని స్థితిలో ఉన్నారు. ఎన్నికలలో ఓటమి తర్వాత మీ కార్యకర్తలను నిట్టనిలువునా ముంచి నీవు, నీ కుమారుడు బెంగుళూరుకి మకాం మార్చి మీ సొంత అభివృద్ధి చూసుకుంటున్నారని పేర్కొన్నారు.మొదటి నుంచి నీకు ఒక విషపు అలవాటు ఉంది.బట్ట కాల్చి ఎదుటివాడి మొహం పైన పడేయడం. తుడుచుకోమని చెప్పడం అలవాటు.మా కార్యకర్తల అభివృద్ధికి మా నాయకుడు పులివర్తి నాని చిత్తశుద్ధితో ఉన్నారు.ప్రతి కార్యకర్త బాగోగులు ఆయన సతీమణి మరియు కుమారుడు వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నారు. నీలాగా కార్యకర్తలను గంజాయి,ఎర్ర చందనం,అక్రమ మద్యము,ఇసుక,గ్రావెల్ స్మగ్లింగ్ చేసుకోమని చెప్పలేదు.మా ఎమ్మెల్యే చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పరుగులు తీయిస్తున్నారు. పాకాల మండలంలో దామలచెరువు-నేంద్రగుంట రోడ్,దామలచెరువు-వల్లివేడు రోడ్డు,గ్రామాల్లో సిసి రోడ్లు,పాకాల టౌన్ నందు సీసీ రోడ్లు,డ్రైనేజీలు,స్మశానవాటికుల పనులు జరుగుతున్నాయి.అదే విధంగా ఊట్లవారిపల్లి సుబ్రమణ్య స్వామి దేవస్థానం వద్ద అభివృద్ధి కార్యక్రమాలు,అనంతరాయుల గుడి వద్ద రోడ్డు నిర్మాణం, ఇలాంటి ఎన్నో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు చూడలేక,ఓర్వలేక మా పార్టీలో అంతర్గత విభేదాలు సృష్టించాలని ప్రయత్నిస్తే నీ చేతులు కాలడం ఖాయం అని అన్నారు.నీ తుడా అవినీతి విచారణ జరగడానికి మా ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.నీ అవినీతి బండారం ఆధారాలతో సహా త్వరలో బయటకు రావడం ఖాయం అని తెలియజేశారు.నెల క్రితం మా ఎమ్మెల్యే సతీమణి పులివర్తి సుధారెడ్డిపై ఆధార రహిత ఆరోపణలు చేసావు.చంద్రగిరి క్లాక్ టవర్ వద్ద బహిరంగ చర్చకు రమ్మని పిలిస్తే రాకుండా వెన్ను చూపావు.నీకు చంద్రగిరి క్లాక్ టవర్ వద్ద నుండి మా నాయకురాలు పులివర్తి సుధారెడ్డి మూడుసార్లు ఫోన్ చేస్తే నువ్వు జవాబు ఇవ్వకుండా ఫోన్ కట్ చేశావు.ఇప్పటికైనా మా పార్టీ పైన అసత్య ఆరోపణలు చేయడం, విభేదాలు సృష్టించడం మానుకోవాలని హెచ్చరిస్తున్నాము.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై వృద్ధుడి అత్యాచారం..?

### బాధితురాలికి ప్రభుత్వం అండగా ఉండాలి: ఐద్వా



**మల్కాజిగిరి, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడుని కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి వినోద, మల్కాజిగిరి మండల కార్యదర్శి మంగ డిమాండ్ చేశారు. మౌలాలి డివిజన్ పిల్లి నర్సింగరావు నగర్ కాలనీ లో గురువారం అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో నివాసం ఉంటున్న 11 సంవత్సరాల మైనర్ అమ్మాయి పై 60 సంవత్సరాల కిషన్ అనే వ్యక్తి దుర్మార్గపు ఆలోచనతో చిన్నపిల్ల అని కూడా చూడకుండా అత్యాచారం చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.30 ఏళ్ల చరిత్రలో అక్క చెల్లి అన్న తమ్ముడు తండ్రి కూతురు లాగా అందరూ కలిసిమెలిసి కాలనీలో ఉంటున్నారు. బాధితురాలు తండ్రి చనిపోవడంతో తల్లి ప్రవేటు డ్యూటీకి వెళ్ళింది. ఆసమయంలో వర్షం రావడం కాలనీ వారు ఎవరు బయటకు రాక పోవడం చూసుకొని మైనర్ బాలిక ఇంటికి వెళ్లి డోర్ పెట్టి అమ్మాయిని అత్యాచారం చేయడం అతి దుర్మార్గమైన చర్య అని నిందితుడుని కఠినంగా శిక్షించాలని కోరారు. బాధితురాలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అండగా నిలబడి న్యాయం చేయాలని, అమ్మాయికి ఉచితంగా పై చదువుల వరకు చదివించాలని, ఆ కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, ప్రభుత్వం ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్.రాజ్య లక్ష్మి, నజీమా, అనిత, షాహిన్, కె.పద్మ నరసమ్మ,అంజమ్మ,లక్ష్మి పౌజీయ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీలు యువ వికాసంను సద్వినియోగం చేసుకోవాలి

### మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జహంగీర్



**మధిర, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** యువత స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ జహంగీర్ తెలిపారు. గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మైనార్టీ ముఖ్య నాయకులు సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న షేక్ జహంగీర్,ఎండి ఫయాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా మైనారిటీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కలిపించనున్నట్లు వారు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఏప్రిల్ 14వ తేదీ 2025 లోపు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కార్పొరేషన్ల వారీగా పథకాల వివరాలు పోర్టల్లో పొందుపర్చబడినందున, దరఖాస్తుదారులు జాగ్రత్తగా పరిశీలించి తమ అర్హతకు అనుగుణంగా పథకాన్ని ఎంచుకోవాలన్నారు.21-55 సంవత్సరాలు,వ్యవసాయ సంబంధిత పథకాలకు 21-60 సంవత్సరాలు వయస్సు పరిమితిగా ఉండగా,ఒక రేషన్ కార్డు కలిగిన కుటుంబంలో ఒక్కరికి మాత్రమే దరఖాస్తు చేసే అర్హత ఉంటుందని తెలిపారు. దరఖాస్తుదారులు ఆధార్ కార్డు,రేషన్ కార్డు,ఆదాయ ధృవీకరణ పత్రం,కుల ధృవీకరణ పత్రం,పాస్పోర్ట్ సైజు ఫోటో, దివ్యాంగుల కోసం సదరం, దరఖాస్తుదారుని మొబైల్ నంబర్ వంటి అవసరమైన ధృవపత్రాలు అవసరం ఉంటుందని తెలిపారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ గౌసుద్దీన్, షేక్ జాకీర్ హుస్సేన్, నూర్ మొహమ్మద్, రబ్బాని, షేక్ గౌసుద్దీన్, జానీ,సుభాని,షేక్ మస్తాన్,ఎండి రహీం తదితరులు పాల్గొన్నారు.

# చేతి వేళ్ళు కోల్పోయిన బాల కార్మికుడు

### 20 లక్షల నష్టపరిహారం అందించాలని సిఐటియు డిమాండ్



**మనోహరాబాద్, ఏప్రిల్ 10 నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి ఇండస్ట్రీస్ లోని టిసిసి తోట కోల్డ్ సెల్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో గాయపడిన కార్మికుడి ఇంటికి వెళ్ళి పరమార్శించిన సిఐటియు నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 19న పరిశ్రమలో విధులు కొనసాగిస్తున్న కార్మికుడికి ప్రమాదం చోటు చేసుకోవడంతో చేతి వేళ్ళు కోల్పోవడం జరిగింది. ఘటన జరిగిన వెంటనే యజమాన్యం హుటాహుటిన కార్మికుడిని హాస్పిటల్ కు తరలించి మెరుగైన వైద్యం అందించ కుండా హాస్పిటల్ యాజమాన్యంతో కుమ్మక్కై నామమాత్రంగా వైద్యం చేయించి బలవంతంగా డిశ్చార్జ్ చేయించి ఇంటికి తరలించారని బాల కార్మికులను అన్ని తెలిసి పరిశ్రమలు పనిచేయించుకొన్న టిసీసీ తోట కోల్డ్ సెల్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాకుండా మైనర్ బాలుడైన అనుభవం లేకున్నా పరిశ్రమలో యంత్రం వద్ద పని చేయించి చేతి వేళ్ళు కోల్పోవడానికి కారణమైన యజమాన్యంపై జిల్లా లేబర్ అధికారులు చర్యలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేసింది. వెంటనే యాజమాన్యం కార్మికుడికి మెరుగైన వైద్యాన్ని అందించి, కార్మికుడికి నష్ట పరిహారం చెల్లించే విధంగా లేబర్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కంపెనీలో జరిగిన ప్రమాదంపై డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ సంగారెడ్డి అధికారికి ఫిర్యాదు చేయడం జరుగుతుందని తెలిపారు. వెంటనే బాల కార్మికుల చేత పని చేయించిన టిసిసి తోట కోల్డ్ సేల్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను సందర్శించి చైల్డ్ లేబర్ అధికారులు యజమాన్యంపై కేసులు నమోదు చేయాలన్నారు. లేనిపక్షంలో కంపెనీ ముందు సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు, ఇందులో సిఐటియు జిల్లా నాయకులు తదితరులు ఉన్నారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా కాశీనాథ్




**మేడ్చల్, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** శ్రీశ్రీశ్రీ దాక్షాయణి దేవి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ నూతన చైర్మన్ గా ధాత్రిక కాశీనాథ్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆల్కోడ్ అయ్యప్ప,ఆల్కోడ్ కార్తీక్,శివ దీక్షా గురుస్వాములు రుద్ర జనార్ధన్,అత్వెల్లి శ్రీనివాస్ గౌడ్, తోట రాజు,యెదుగని శ్రీనివాస్, రాజిరెడ్డి, సత్యనారాయణ, కనకాల నర్సింగ్ రావు,మామిండ్ల సత్యనారాయణ (వేణు), గుమ్మడిదల రాజేష్,నవీన్ గౌడ్,సూర్య ప్రకాష్,సునీల్,పెంజర్ల సాయి యాదవ్ (నాని),మేడ్చల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు నడికొప్పు నాగరాజు (చాపరాజు) ముదిరాజ్,జంగా హరికృష్ణ యాదవ్,కౌడే మహేష్ కురుమ, రొయ్యపల్లి మల్లేష్ గౌడ్,బత్తుల మధుకర్ యాదవ్ మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు నారెడ్డి కొండల్ రెడ్డి, విజయ్, మోహన్ రెడ్డి,మేడ్చల్ పట్టణ పుర ప్రముఖులు,శివ గురుస్వాములు,శివ స్వాములు, మాజీ ప్రజా ప్రతినిధులు, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి

### డైనింగ్ హాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అడ్లూరి



**ధర్మపురి, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** నియోజకవర్గం ధర్మారం మండల కేంద్రంలోని గిరిజన మినీ గురుకుల (బాలికలు) పాఠశాలలో సుమారు రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన డైనింగ్ హాల్ ను ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య వ్యవస్థకు పెద్ద పీట వేస్తోందని,విద్యార్థులకు డైట్ చార్జీలను,కాస్మొటిక్ చార్జీలను పెంచడం,హాస్టల్లో మౌలిక వసతులను కల్పించడం వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు.ధర్మపురి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ హాస్టల్ కూడా ముఖ్యమంత్రి మంజూరు చేశారని,అలాగే ఒక డిగ్రీ కళాశాల,ఐటీఐ కళాశాలను కూడా మంజూరు చేయించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని,దీనిపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ



**పెబ్బేరు, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో గురువారం పోషణ పక్వాడ కార్యక్రమం సూపర్ వైజర్ వినోద ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిరుధాన్యాల గురించి వాటినుండి అందే పోషణ గురించి గర్భిణీ మహిళలకు, యుక్త వయస్సు మహిళలకు బాలికలకు, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ఇన్చార్జి సిడిపిఓ బాలిశ్వరి, ఏసిడిపిఓ ఝాన్సీలక్ష్మి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సూపర్ వైజర్ మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు అంగన్వాడి పరిధిలో గల మహిళలకు చిరుధాన్యాల వల్ల అందే పోషక విలువలను తెలియజేయడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్క మహిళలు రాగులు,సజ్జలు, కొర్రలు, మొదలగు త్రుణ ధాన్యాలలో ఐరన్ పిండిపదార్థాలు అధికంగా లభిస్తాయని తెలిపారు. చిరుధాన్యాలను తప్పనిసరిగా మహిళలందరూ స్వీకరించి ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎల్ హెచ్.పి వినీల, ఏఎన్ఎం శివకుమారి, అంగన్వాడీ కార్యకర్తలు నర్మద,రాధ, లలిత, ఆశా కార్యకర్తలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ నేత వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లి రాజు జన్మదిన వేడుకలను నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శాలువాతో సన్మానించి కేక్ కట్ చేశారు.

*-యాప్రాల్, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):*

# అభివృద్ధి పనులను ప్రారంభించిన పొంగులేటి


తిరుమలాయపాలెం, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్): ఇందిరమ్మ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం అని, పేదలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చిత్తశుద్ధితో అమలు చేస్తుందని మంత్రి పొంగులేటి అన్నారు. గురువారం మంత్రి తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేసారు.ఇస్లావత్ తండాలో 30 లక్షలతో, మేడిద పల్లిలో 20 లక్షలతో,తెట్టెలపాడులో 20 లక్షలతో, పిండిప్రోలులో 30 లక్షలతో, తిరుమలాయ పాలెంలో 30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డులను, 60.20 లక్షలతో నిర్మించిన సహకార సంఘం గోదాం, కార్యాలయ భవనాన్ని, పిండిప్రోలులో నాబార్డు వారి స్పెషల్ రీఫైనాన్స్ స్కీమ్ క్రింద 47.52 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం గోదాం, అగ్రి అవుట్ లెట్స్ ను మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదలకు అభివృద్ధి, సంక్షేమ



కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.పాలేరు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో తాను నేడు మంత్రిగా ఉన్నానని, తాను కొత్తగూడెం వెళ్తాననే ప్రచారం అబద్ధమని స్పష్టం చేశారు.తిరుమలాయపాలెం మండలంలో 14 కోట్లతో గ్రామాలలో రోడ్లు మంజూరు చేశామని, గ్రామ పరిధిలో సిసి రోడ్ల విస్తరణకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ కింద 56 మంది లబ్ధిదారులకు 18 లక్షల 68 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, జిల్లా సహకార అధికారి గంగాధర్, ఆర్ అండ్ బి ఎస్ ఇ యుగంధర్, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఏడిఏ సరిత,డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, మండల ఎంపిడివో సిలార్ సాహెబ్, ఇంచార్జ్ తహశీల్దార్ సుధీర్, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా జీరో చిట్టీల దందా నడిపితే చర్యలు

## పెబ్బేరు ఎస్ఐ యుగేందర్ రెడ్డి



పెబ్బేరు, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్): అనుమతి లేకుండా జీరో చిట్టీల దందా నడిపితే చట్టపరంగా చర్యలు తప్పవని పెబ్బేరు ఎస్ఐ యుగేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి విచ్చలవిడిగా ఎలాంటి అనుమతి లేకుండా జీరో చిట్టీల దందా విచ్చలవిడిగా నడుస్తుందని తెలిసి తెలవక అమాయక ప్రజలు కాయకష్టం చేసుకుని సంపాదించుకున్న డబ్బును జీరో చిట్టీలు నడుపుతున్న వ్యాపారుల చేతుల్లో పెట్టి దాచిపెట్టుకున్న డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని,ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండా రెచ్చిపోతున్న చిట్ ఫండ్స్ మోసాలు అంతులేకుండా కొనసాగుతున్నాయి, లక్షల్లో చిట్టీలు నడిపిస్తూ రోడ్లపైన జీవనోపాధి కోసం చిన్నచిన్న చిల్లర వ్యాపారాలు చేస్తున్న కూరగాయల వ్యాపారస్తులు, హోటల్స్, టిఫిన్ సెంటర్స్, పాన్ షాపు, టీ కొట్టు ల తోపాటు చిరు వ్యాపారస్తుల దగ్గర దినదినం సంపాదించిన డబ్బులు చిట్టి వ్యాపారస్తులు తీసుకొని చివరకు చిట్టి కాల పరిమితి ముగిసిన కూడా ఇవ్వవలసిన డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గిరిచేస్తూ ఉన్నారు.ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరా చేసుకుని అధిక వడ్డీలు ఆశచూపి చాలా మంది ఈ చిట్టీల వ్యాపారం నడిపిస్తున్నట్లు తెలుస్తుంది.ఇలాంటి అక్రమ చిట్టీ మోసాలకు గురైతే స్థానిక పోలీసులను ఆశ్రయించి న్యాయం పొందాలని సూచించారు.ప్రతి విషయంలో ప్రజలు పోలీసులకు సహకరించి ఇలాంటి అక్రమ వ్యాపారాలతో పాటు సైబర్ క్రైమ్ నేరాలు దొంగతనాలు, హత్యలు అత్యాచారాలు వంటి అనేక విషయాలను ప్రజలు పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు.అంతేకాక అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ చట్టాన్ని చేతిలోకి తీసుకొని ఇష్టారాజ్యంగా అనేక ఇతర అక్రమ వ్యాపారాలు రియల్ ఎస్టేట్ వ్యాపారంతో పాటు ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియా, గంజాయి మాఫియా వంటి ఇతర ఆగడాల కదలికలను పోలీసులకు తెలియజేసి నేర రహిత పట్టణంగా మన పెబ్బేరుని నిలపాలని ఎస్ఐ యుగేందర్ రెడ్డి కోరారు.

# ఇల్లందు బస్టాండ్ ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే కోరం



ఇల్లందు, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్): ఇల్లందు ఆర్టీసీ బస్టాండ్ ను ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆకస్మిక తనిఖీ చేశారు, బస్టాండ్ లోని ప్రయాణికులతో ముచ్చటించి బస్టాండ్ లోని ఆర్టీసీ ఉద్యోగులతో మాట్లాడి.బస్టాండ్ లో ఉన్న కార్గో సెంటర్ ను పరిశీలించారు,రోజు ఇక్కడ నుండి వెళ్లే ప్రయాణికుల సంఖ్య కార్గో పార్సిల్స్ తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.శానిటేషన్ బస్టాండ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. బస్ స్టేషన్ లో ఉన్న షాపులలో నాణ్యమైన ఆహార వస్తువులు ఉండాలని కాలం చెల్లిన ఆహార వస్తువులు ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. స్టాల్స్ లో అదనపురేట్లకు వస్తువులు అమ్మ రాదని ఒకవేళ అలాంటి ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవన్నారు. డ్రింకింగ్‌వాటర్‌ప్లాట్ ఫామ్ లను పరిశీలించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, మడుగు సాంబమూర్తి,మండల రాము,మాజీ ఎంపిటిసి పూణెం సురేందర్, డి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి సేవలను ప్రశంసించిన




## ప్రపంచ బ్యాంక్ బృందం

అమీర్ పేట, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్): ప్రపంచ బ్యాంక్ బృందం సభ్యులు నగరంలోని అమీర్ పేట్ పట్టణ సామాజిక ఆరోగ్య కేంద్రానికి సందర్శించి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రావు ఫ్, ఆర్. ఎం. ఓ డాక్టర్ వినాయక్ తో కలియ తిరుగుతూ ఆరోగ్య కేంద్రంలోని వివిధ వైద్య విభాగాలలో అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ప్రసూతి వైద్య విభాగంలో సుఖ ప్రసవాలు గణనీయంగా జరుగుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఓపి వైద్య విభాగంలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. చిన్నారుల వైద్య విభాగంలో చిన్నారులకు నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని గుర్తించారు. ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత మంచిగా కొనసాగుతుందని చెప్పారు. రోగులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలోని అన్ని వైద్య విభాగాలలో ఉన్నతమైన వైద్య సేవలు అందుతున్నాయని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, వైద్య సిబ్బంది ఉన్నారు.

# జమాల్ ఖాన్ ను సన్మానించిన నంద్యాల సహోదరులు



చింతూరు, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్): ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జేకే సిటీ ట్రస్ట్ చైర్మన్ ఏం డి జమాల్ ఖాన్ ను గురువారం నంద్యాల లో ముస్లిం సంఘ సహోదరులు షాలువతో సన్మానించారు. కడప, కర్నూలు, నంద్యాల, తిరుపతి ప్రాంతాల నుండి అనేకమంది జమాఖాన్ వద్ద ఆయుర్వేద మందులు వాడి స్వస్థత పొందినందుకు గాను నంద్యాలలో జమాల్ ఖాన్ ను ఆహ్వానించి సన్మానం నిర్వహించి అభిమానాన్ని చాటుకున్నారు. నూర్ క్లినిక్ ఆసుపత్రికి చెందిన బాబన్ వైద్యులు ఆతిథ్యం ఏర్పాటు చేసినారు. అక్కడే ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది మక్బూల్, రియాజ్, నటరాజ్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుని ఇంట్లో.. ఎమ్మెల్యే బీర్ల సన్న బియ్యం భోజనం



మోటకొండూరు, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్): మోట కొండూరు మండలం మండల కేంద్రంలోని అంబన బోలు అమ్మనబోలు గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం సన్న బియ్యంతో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నిరుపేద లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో సహపంక్తి భోజనం చేశారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం బాగున్నాయని మహిళలు కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

# నాగారంలో ఆగని అక్రమ నిర్మాణాలు



నాగారం, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్): నాగారం మున్సిపాలిటీ విజయపురి కాలనీలో పాత ఇంటిపై ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా అదనపు ఫ్లోర్, దానిపై పెంట్ హౌజ్, ప్రధాన రహదారి అనుకోని అక్రమ సెల్లార్, షేటర్స్ నిర్మిస్తున్నా అక్రమ నిర్మాణా దారులు. వివరాల్లోకి వెళితే అక్రమంగా నిర్మాణం కొనసాగిస్తే ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడే అవకాశం ఉన్నందున అధికారులు చర్యలు చేపట్టి అక్రమ నిర్మాణాలు మళ్ళీ పునరావృతం ఇలాంటి సంఘటనలు జరుగకుండ చూడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రధాన రహదారి పై అక్రమ సెల్లార్ నిర్మాణం చేస్తుంటే అక్రమంగా నిర్మాణం చేస్తున్న అధికారులు వాటి పై చర్యలు చేపట్టాలని స్థానికుల అభిప్రాయం వ్యక్తం చేశారు. నాగారం నుండి ఘట్ కేసర్ వెళ్లే ప్రధాన రహదారి పై అక్రమ షేటర్స్ తో ప్రభుత్వంకు వచ్చే ఆదాయం తగ్గడం అధికారులు ద్రుష్టి పెట్టి వాటి పై చర్యలు చేపట్టి ప్రభుత్వం ఆదాయం సమాకురేలా చర్యలు ఉండాలని అధికారులను స్థానికులు కోరారు.

# బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేష్టం



మొవ్వ, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్): బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేష్టమని ఐసిడిఎస్ సూపర్వైజర్స్ కె ఎస్ కళ్యాణి, యేనుగు పుణ్యవతి తల్లులకు సూచించారు. ఏప్రియల్ 8 నుంచి 22 వరకు జరిగే పౌష్టికాహార పక్షోత్సవంలో భాగంగా గురువారం మండలంలోని పెదపూడి, కూచిపూడి, మొవ్వ అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహారంపై తల్లులకు, గర్భిణీ స్త్రీలకు సూపర్వైజర్స్ అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన దగ్గర నుండి తల్లిపాలు ఇవ్వాలని సకాలంలో బిడ్డకు వ్యాక్సిన్ వేయించాలని, గర్భిణీ స్త్రీలు అంగన్వాడీ కేంద్రంలో పేరు నమోదు చేయించుకుని తద్వారా అందించే పౌష్టికాహారం సద్వినియోగనరచుకోవాలని సూపర్వైజర్స్ సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు సిహెచ్ నాగమణి, ఆర్ నాగమణి, నెరుసు గోపి పలువురు గర్భిణీ స్త్రీలు తల్లులు చిన్నారులు పాల్గొన్నారు.

# నాచారంలో బీసీ సంఘాల జేఏసీ ఆవిర్భావం



నాచారం, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్): నాచారం లోని బహుజన సాహిత్య అకాడమీ కార్యాలయంలో నాచారం లోని బీసీ నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. నల్ల రాధకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ కౌన్సిలర్ జి. రాంకోటేశ్వర రావు హాజరై ప్రసంగించారు. బీసీ ప్రతినిధులు మహేష్ యాదవ్ , ఐ తగోని రమేష్ గౌడ్, రాజబాబు పటేల్, సాయి గౌడ్, వంజ మధు ముదిరాజ్, బొల్లం చంద్ర మౌళి మేదర, రమేష్ నాయి, వెంకటేష్ నేత, స్వామి నాయి, బాలరాజు గౌడ్, దామెర సతీష్ కుమ్మరి, జూపల్లి అవినాష్ రజక, శ్రీనివాస్ శెట్టిబలిజ, కొల్లూరి లింగస్వామి యాదవ్, బలు యాదవ్, రాజు ముదిరాజ్ గార్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారు దళిత సంఘాల జేఏసీ కన్వీనర్ కరాటే శ్రీరామ్, ఎమ్మార్పీఎస్ అంజి మాదిగ,టీచర్ అమరేందర్ రావు,కొమ్మగాళ్ళ వెంకటేశ్వర్లు,బొడ్డు శివ,ఏళ్ల సంతోష్, జితేందర్.

# జిల్లా జడ్జిని కలిసిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు



ఇల్లందు, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్జి వసంత్ పాటిల్ ని ఇల్లందు బార్ అసోసియేషన్లో నూతనంగా ఎన్నికైన బార్ అధ్యక్షులు కె.ఉమా మహేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, ఉపాధ్యక్షుడు ఎస్. కే. యం. డి ఖాసిం, సంయుక్త కార్యదర్శి, చినుముల నవీన్ కుమార్, కోశాధికారి మూడు వినోద్ మర్యాదపూర్వకంగా కలిసి, జిల్లా జడ్జిని శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులకు. కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు నందు ఖాళీగా ఉన్న సిబ్బంది కొరతను త్వరలోనే భర్తీ చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# చిట్యాలలో ఎమ్మెల్యే భాష్యం ప్రజా దర్బార్



బెల్లంకొండ, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్): మండలంలోని న్యూ చిట్యాల గ్రామంలో గురువారం ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్. ఈ సందర్భంగా వారు ప్రజల నుంచి వచ్చిన125 వినతులను ఆయన స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల వద్దకే ప్రభుత్వ పాలనను చేరువ చేసేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో ప్రజల సమస్య పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.డ్రైనేజీ వ్యవస్థ, సిజనల్ వ్యాధులు,త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆయా శాఖల వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ అక్షిపున్నిసా బేగం,ఎంపీడీవో వై.హనుమా రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి పి ఎస్ కే మస్తాన్ షరీఫ్,సర్పంచ్ జ్యోతి సముద్రం,న్యూ చిట్యాల మాజీ సర్పంచ్ హనుమంతరావు నాయక్, మండల బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు,కోర్ కమిటీ సభ్యులు వెన్న సీతారామిరెడ్డి, పార్లమెంట్ బీసీ మెంబర్ ఓర్చు ఆనంద్ ,ఏవో కృష్ణయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు వివిధ శాఖల అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రచారంలో మజ్జిగ పంపిణి



చింతూరు, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్): చింతూరు లోని ఐ టి డి ఎ ప్రాంగణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కంప్యూటర్ అధ్యాపకులు, మన్యం కవి, నూనె రమేష్ ఏర్పాటు చేసిన చలివేంద్రంలో పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలను గురించి నూనె రమేష్ వివరించారు. ఐ టి డి ఎ కి విచ్చేసిన వివిధ మండలాల ప్రజలకు ఉపశమనం కోసం చల్లని మజ్జిగ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ హితం కోసం ప్లాస్టక్ నిర్మూలన చెయ్యాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ పర్యావరణానికి సమాజానికి కలుగ జేస్తున్న ప్రమాదాలనువివరిస్తూ ప్లాస్టిక్ పెనుభూతంగా తయ్యారయ్యిందన్నారు. ప్లాస్టిక్ పర్యావరణ కాలుష్యం,సముద్ర జీవులకు హాని పశువులకు ముప్పు, ఆరోగ్య సమస్యలు వ్యర్థ నిర్వహణ సమస్య,భూమి ఉర్వరత తగ్గింపు వంటి ఇబ్బందులను కలిగిస్తుందాన్నారు. ప్లాస్టిక్‌కు బదులుగా జూట్, కాగితం, ఇలాంటివి వాడాలన్నారు.పునర్వినియోగ చేయగల ప్లాస్టిక్ మాత్రమే ఉపయోగించి ఒక్కసారి వాడి పడేసే ప్లాస్టిక్ ని పూర్తిగా నిషేదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల అధ్యాపకులు కట్టా శైలజ, గూడెం హారతి, విద్యార్థులు వేముల చిరంజీవి, గణేష్, మురళి దుర్గ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.



అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఖాధీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలో పరిశ్రమల ఏర్పాటు గురించిన సమాచారాన్ని రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు చైర్మన్ కస్తూరి కోటేశ్వర చౌదరి(కే. కే. చౌదరి) గురువారం అందజేశారు. రైల్వేకోడూరు నియోజవర్గ అభివృద్ధికి సంబంధించిన అంశాలను ఆయన ముఖ్యమంత్రికి తెలియజేశారు.

– రైల్వే కోడూరు ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):

## సాంకేతిక యుగం మూఢనమ్మకాల మయం

- మూడు బజార్లలో దర్శనమిస్తున్న నిమ్మకాయలు, పసుపు, కుంకుమ, జీడిగింజలు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న ప్రజలు



**కరీంనగర్, ఏప్రిల్10 (నిఘా న్యూస్):** ప్రపంచం సాంకేతిక రంగంలో రోజురోజుకీ దూసుకుపోతున్నప్పటికీ ప్రజల్లో మాత్రం మూఢ నమ్మకాలు వీడడం లేదు. దీనికి సాక్షాత్తు నిదర్శనమే కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పలు వీధుల్లో ప్రతిరోజు దర్శనమిస్తున్న కొన్ని సంఘటనలు చేస్తే అర్థమవుతుంది. నగరంలోని పలు వీధుల్లో రాత్రి వేళల్లో పసుపు, నిమ్మకాయ, జీడిగింజలు మొదలైన వాటితో దిష్టి తీసి మూడు దారులు ఉన్న ప్రదేశాల్లో వేస్తున్నారు. దీంతో అటువైపు వెళ్లిన వారు చూసిభయానికి గురవుతున్నారు. తమకు తమ పిల్లలకు ఏమైనా అవుతుందని ఆ దింపి పోసిన వస్తువును చూసి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాంకేతికంగా ఇంత అభివృద్ధి చెందినప్పటికీ ఇలాంటి మూఢ నమ్మకాలు ప్రజలను నేటికీ పీడిస్తున్నాయి. ఇంట్లో ఎవరికైనా ఏదైనా ఆపద వస్తే ఆస్పత్రికి వెళ్లాల్సింది పోయి ఇంట్లో పలు వస్తువులతో ఇలా చేస్తూ మూడు బజార్లలో వాటిని వదిలేసి వస్తున్నారు. ఇలా చేయడంతో తమకు సమస్య తీరుతుందని పలువురు అనుకోవడమే ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి పూల కారణమవుతోంది. అయితే వీటితో ఆ దారిలో వెళ్లేవారు రాత్రివేళలో భయాందోళనకు గురవుతున్నారు. ఈ మూఢ నమ్మకాలపై ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసే ప్రజల్లో చైతన్యం తేవాలని పలువురు కోరారు.

## మైనంపల్లిసహకారంతో సాగు నీరు విడుదల



**తూప్రాన్, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా రామయంపేట్ కెనాల్ నుండి పంట పొలాలకు నీరు వచ్చే అవకాశం ఉండడంతో తూప్రాన్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి మైనంపల్లి హనుమంతరావుతో ప్రత్యేకంగా మాట్లాడారు. తక్షణమే వారు కల్పించుకొని సంబంధిత వ్యవసాయ అధికారి జేఈడిఈని, నీటినీ విడుదల చేయాలని కోరగా గుండ్రెడ్డిపల్లి మల్కాపూర్ గ్రామాలకు వ్యవసాయ నీటిని విడుదల చేశారు. గతంలో మల్కాపూర్, గుండ్రెడ్డిపల్లి రైతులు తమ సొంత డబ్బులు నాలుగు లక్షలు పోగు చేసుకుని వరి పొలాలకు అడ్డుగా ఉన్న బండరాయిని యంత్రాల సాయంతో తొలగించారు. అయితే కెనాల్ ద్వారా నీటిని విడుదల చేయడంతో సమీపంలోనికి నీరు చేరుకోవడం చూసి ఆనందం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు. రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో మల్కాపూర్, గుండ్రెడ్డిపల్లి చెరువులోకి నీరు వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు హర్ష వ్యక్తం చేశారు, ఇందులో సేవాదళ్ కిష్టారెడ్డి, యాదిరెడ్డి, కృష్ణరామ్ రెడ్డి, రాములు, ఆంజనేయులు, మహేష్, రమేష్, స్వామి లు ఉన్నారు.

# నల్లగండ్ల చౌరస్తాలో సుందరీకరణ

- విద్యుత్తు వెలుగులతో అభివృద్ధి చేసిన కూడలి ప్రారంభం • ప్రతి కూడలిని సుందర శోభిత వనంగా తీర్చి దిద్దుతాము • పిఏసి సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** శేరిలింగపల్లి నియోజకవర్గంలోని ప్రతి కూడలిని సుందర శోభిత వనంగా తీర్చిదిద్దుతామని, అభివృద్ధి చేసిన జంక్షన్లను ప్రారంభించుకోవడం సంతోష కరంగా ఉందని పీఎస్ సి చైర్మన్ గాంధీ అన్నారు. శేరిలింగపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, గచ్చిబౌలి కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డితో కలిసి గచ్చిబౌలి, నల్లగండ్ల చౌరస్తాలో సుందరీకరణను ఎమ్మెల్యే అరికపూడి గాంధీ ప్రారంభోత్సవం చేశారు. అన్ని హంగులు, సకల సౌకర్యాలతో కూడలిని అభివృద్ధి చేయడం జరిగిందని ప్రజలు, వాహన దారులను, చూపరులను ఆకట్టుకునేలా అద్భుతంగా కూడలిలను తీర్చిద్దిద్దడం జరిగిందన్నారు. చక్కటి స్వచ్ఛమైన ఆహ్లాదకరమైన పచ్చదనంతో కూడిన కూడలిలను ఏర్పాట్లు చేయడం వల్ల పిల్లలు, వృద్ధులు, ప్రజలు కాసేపు సేద తిరడానికి అనువుగా, కూర్చోడానికి వీలుగా బల్లలు ఏర్పాటు చేశామన్నారు. నియోజకవర్గంలో ప్రతి కూడలిని సుందర శోభిత వనంగా తీర్చిదిద్దుతామని చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## చెత్త నుండి విద్యుత్ ఉత్పాదన కేంద్రం వద్దు

బలబద్రపురంలో ఎమ్మెల్యే సమక్షంలో గ్రామసభ తీర్మానం

**బిక్కవోలు, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలబద్రపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ రామారావు అధ్యక్షతన గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభకు స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కూటమి నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బలబద్రపురం గ్రామానికి 250 మీటర్ల దూరంలో ప్రభుత్వం తలపెట్టిన చెత్త నుండి విద్యుత్ ఉత్పాదన పరిశ్రమపై పంచాయతీ అధికారులకు వచ్చిన ఫిర్యాదు మేరకు సభ నిర్వహించారు. అయితే చెత్త నుండి విద్యుత్ ఉత్పాదన కేంద్రాలను ప్రభుత్వం ఆరు చోట్ల చెత్తను నివారించాలని సంకల్పంతో ఈ పరిశ్రమలను ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే వెల్లడించారు. అయితే అన్నిచోట్ల వేరు బలబద్రపురంలో పరిస్థితి వేరని బలబద్రపురంలో ఇప్పటికే కే పి ఆర్ సంస్థ ఆధ్వర్యంలో కెమికల్ పరిశ్రమలు, గ్రాసం ఇండస్ట్రీ పేరుతో మరో కెమికల్ పరిశ్రమ ఉండటం, తద్వారా బలబద్రపురం గ్రామంలో ఎక్కువ శాతం క్యాన్సర్ బారిన పడటం అంతేకాకుండా భూగర్భ జలాలు అడుగంటి పోవడం ఆందోళన కలిగించే విధంగా ఉందని వారు పేర్కొన్నారు. చెత్త నుండి విద్యుత్ ఉత్పాదన కేంద్రం కాపవరం గ్రామ పరిధిలోకి వచ్చిన అది బలబద్రపురం గ్రామానికి అతి చెరువులో ఉండటంతో కాపవరం గ్రామంలో చెత్త నుండి



విద్యుత్ ఉత్పాదన పరిశ్రమ వద్దని తీర్మానించగా పక్కనే ఉన్న బలవద్రపురంలో గ్రామసభ నిర్వహించాలని వచ్చిన ఫిర్యాదుల మేరకు నిర్వహించారు. చెత్త నుండి విద్యుత్ ఉత్పాదన పరిశ్రమ వద్దని తీర్మానం చేయడం చాలా సంతోషించ తగ్గ విషయమని అధికారులు వచ్చినప్పుడు కూడా ఇదేవిధంగా చెప్పినందుకు అందరికీ ధన్యవాదాలని ఆయన అన్నారు. కనుక ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని ఇటువంటి పరిస్థితుల మధ్య, పరిశ్రమలకు నేను నా ప్రభుత్వం ఎప్పుడు వ్యతిరేకంగానే పోరాడుతామని చెత్త నుండి విద్యుత్ ఉత్పాదన పరిశ్రమ గ్రామ పరిసర ప్రాంతాల్లో రాకుండా తన వంతు ప్రయత్నం చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బలబద్రపురం లారీ అసోసియేషన్ అధ్యక్షులు సుబ్బారెడ్డి మండల ఎంపీపీ తేతలి సుమ, రాష్ట్ర సర్పంచుల మాజీ అధ్యక్షులు పడాల రాము తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ప్రపంచ హోమియో దినోత్సవం

**రామంతపూర్, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** ప్రభుత్వ హోమియోపతి మెడికల్ కళాశాల బోధన ఆసుపత్రిలో గురువారం 270 వ ప్రపంచ హోమియో దినోత్సవం సందర్భంగా కళాశాల ఆవరణలో ఉన్న హోమియో వైద్యం సృష్టికర్త డాక్టర్ హనీ మాన్ విగ్రహానికి కాళోజీ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ నందకుమార్ రెడ్డి ఆయుష్ డైరెక్టర్ హైమావతి, మాజీ కేంద్ర మంత్రి కే వేణుగోపాల్ చారి పూలమాలలు సమర్పించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణ నుంచి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వరకు హోమియో వాక్ నిర్వహించారు. అనంతరం వారు ప్రముఖ హోమియో వైద్యులు రామంతపూర్ ప్రభుత్వ హోమియో ఆసుపత్రి భవన నిర్మాణ దాత డాక్టర్ సోహన్ సింగ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దాదాపు 100మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆయుష్ అదనపు డైరెక్టర్ డాక్టర్ ఎన్. లింగరాజు, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి, తెలంగాణ హోమియో వైద్యుల సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పార్థసారథి, ఆస్పత్రి సూపరింటెంట్ డాక్టర్ విజయ తదితరులు పాల్గొన్నారు.

## కొంకుదురు కెనాల్ పై వంతెన నిర్మాణం

ఎమ్మెల్యే నల్లమిల్లి కృష్ణారెడ్డి వెల్లడి



**బిక్కవోలు, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజక వర్గం బిక్కవోలు మండలం కొంకుదురు గ్రామంలో ఉన్న కెనాల్ పై వంతెనను అధికారులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కాలువలు, వంతనాలు,రోడ్లు గాలికి వదిలేసారని అయితే కుంకుదురు వంతెన శిథిలావస్థకు రావడంతో 2014 నుంచి 2019 తెలుగుదేశం పాలనలో కొంకుదురు కెనాల్ పై వంతెన నిర్మాణం చేపట్టాలని ఉద్దేశంతో రెండు కోట్ల రూపాయలు మంజూరు చేశారు. అయితే తర్వాత ప్రభుత్వం మారడం ఆ ప్రభుత్వం స్వప్రయోజనాల కోసం అభివృద్ధిని గాలికి వదిలేయడం జరిగిందని మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ వంతెన పరిస్థితిని గతంలో రెండు కోట్ల రూపాయలు శాంక్షన్ అయిన విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకురావడం జరిగింది. ఆయన వెంటనే స్పందించి కావలసిన చర్యలు తీసుకోవడం జరిగింది. అందులో భాగంగా గురువారం అధికారులతో ఈ వంతెన పరిశీలన చేయడం జరిగిందని త్వరలోనే కొత్త వంతెన కు శ్రీకారం చుడతామని ఆయన అన్నారు. ఆయన వెంట ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భీమ్ దీక్ష ముగింపు సభను విజయ వంతం చేద్దాం

స్వేరో స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి శ్రీనివాస్



**వరంగల్, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్ మాట్లాడుతూ గురువారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు ఏప్రిల్ 13న తేదీన జరగబోయే భీమ్ దీక్ష ముగింపు సభను విజయవంతం చేయాలని అన్నారు. భయ విమోచన దినోత్సవం భయాన్ని దహించు జ్ఞానాన్ని పెంచు భయ నిర్మూలనకై అభయం దేశ చరిత్రలో ప్రజా సంక్షేమానికై డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశించిన మార్గంలో పయనిస్తూ విద్యార్థుల కోసం నిరుద్యోగుల కోసం, అదేవిధంగా బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనేక కార్యక్రమాలను కొనసాగిస్తూనే జ్ఞాన సమాజమే అంతిమ లక్ష్యంగా పనిచేస్తున్న ఏకైక నెట్వర్క్ స్వేరోస్ అని ఎల్తూరి సాయికుమార్ స్వేరో అన్నారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని ఎక్స్ రోడ్డు వద్ద ఏప్రిల్ 13న జరగబోయే భీమ్ దీక్ష విమోచన దినోత్సవం ముగింపు సభను విద్యార్థులు నిరుద్యోగులు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరడం జరిగింది ప్రజలందరూ భయాలను వీడి సాధించాల్సిన గమ్యాలను లక్ష్యాలను చేర్చుటకు సంసిద్ధం అవుతూ జ్ఞానవంతమైన సభకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో వెళ్దాం, భయాన్ని నిర్మూలిద్దాం అనుకున్న లక్ష్యాలను చేరుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రత్నాకర్ సాత్విక్ తానేష్ మహేష్ విజయ్ గణేష్ సురేష్ వినయ్ మోజేష్ సతీష్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలన క్యాన్సర్ కంటే ప్రమాదకరం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నో విజన్, నో మిషన్ ఓన్లీ కరప్షన్
- ఎమ్మెల్సీ గోదావరి



**సంగారెడ్డి, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** దేశంలో అభివృద్ధి పాలన బిజెపి ప్రధాని నరేంద్ర మోదీ తోనే సాధ్యమని బిజెపి ఎమ్మెల్సీ గోదావరి అన్నారు. గురువారం జిల్లా పార్టీ కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలువు మేరకు 'చలో బస్తీ'చలో గావ్ కార్యక్రమం చెపట్టిందని పేర్కొన్నారు. ప్రతి బిజెపి ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. ఈ సంవత్సరం పూర్తి కలం అంబేద్కర్ జయంతిని ఛలో బస్తీ, ఛలో గ్రామాల పేరిట ప్రజల మధ్య బిజెపి జరుపు కుంటుదని తెలిపారు. పట్టణ మున్సిపాలిటీలు మండల కేంద్రలు గ్రామాలల్లో బిజెపి ప్రజా ప్రతి నిధులు, గ్రామాల్లో కనీసం రెండు రోజులు, రోజుకు ఎనిమిది గంటల పాటు బస్తీలో ప్రజలతో మమేకం కావాలన్నారు. బిజెపి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలతో చేర్చించాలన్నారు.

బూత్ కమిటీ సభ్యులలతో దేవాలయాలు, స్కూళ్లు, ఆసుపత్రులు, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి, సీనియర్ నాయకులతో కలిసి రచ్చబండ నిర్వహించాలన్నారు. ఈ కార్య క్రమం విజయవంతం కావడానికి అందరు కలసి గట్టుగా పని చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎఐసీసీ మీటింగ్‌లో బ్రిటిష్ పాలనను అభినందించడం సిగ్గుచేట న్నారు. 1985లో మొదలైన కాంగ్రెస్ నేటి వరకు అనైతిక పాలన కొనసాగిస్తూ దేశానికి ముప్పుగా మారిందన్నారు. దేశం కోసం, ధర్మం కోసం ప్రధానమంత్రి మోదీ నిరంతరం పని చేస్తున్నారన్నారు. మల్కాజ్‌గిరి,చేవెళ్ల నియోజక వర్గాల్లో కాంగ్రెస్ ఓటమిని చవిచూసైనా బుద్ధి మరడం లేదని విమర్శించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి బ్రిటిష్ పాలన దేశాన్ని దోచుకుంటే, ఆతని తెలవక పోవడం విచారకారమన్నారు. రాష్టంలో ప్రజలు అధికారం ఇస్తే మళ్ళీ మోసలకు తెరలేపా రన్నారు. 2024, 2025 సంవత్సరం టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలిచి ప్రజల విశ్వాసం పొందిందని తెలిపారు. దేశ ప్రజలు అవి నీతి రహిత పరి పాలన బిజెపి తోనే సాధ్యమని నమ్ము తున్నారనితెలిపారు. నమ్మకం. గడిచిన ఎమ్మెల్సి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని ప్రలోభాలకు గురించేసినా రాష్ట్ర ప్రజలు ముఖ్యంగా మేధావులు, బీజేపీ వైపే ఉండి గెలిపించా రన్నారు. నరేంద్ర మోదీ పాలన దేశం ప్రపంచంతో పోటీ పడుతోందన్నారు. రాబోవు రోజుల్లో మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదుగుతోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి విజన్ లేదు, మిషన్ లేదని ఓన్లీ కరప్షన్ పాలనను కొనసాగిస్తుందని తెలిపారు. రాష్టంలో కాంగ్రెస్ 3జీ పాలన చేస్తే, బిజెపి 5జీ పాలన కొంసాగిస్తుందని పేర్కొన్నారు. దేశంలో 18 కోట్లకు పైగా ఉద్యోగాలు యువతకు కల్పించిందని తెలిపారు. రాష్టంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు పరుచడంలో విఫలమైయిందన్నారు. రాష్టంలో బీజేపీ విజయయాత్ర ఇప్పటికే ప్రారంభ మైందని తెలిపారు. ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర నాయకులు రాజేశ్వర్ రావు దేశ్ పాండే జిల్లా అధ్యక్షురాలు గొదావరి నాయకులు ముత్తి రెడ్డి మల్లేశం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నోటి పరిశుభ్రతతోనే శరీర ఆరోగ్యం

పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ ప్రొఫెసర్ డా. సోనియా దత్త

**హైదరాబాద్, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** నోటి ఆరోగ్యంతోనే శరీర ఆరోగ్యం అని ఎండీఎస్, పీహెచ్ డీ, పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ ప్రొఫెసర్ డాక్టర్ సోనియా దత్తా అన్నారు. నోటి ఆరోగ్య సమస్యలు, దంతక్షయం



పిల్లలను, పెద్దలను ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు. పేలవమైన నోటి పరిశుభ్రత అలవాట్లు, కార్బోనేటేడ్ పానీయాల వినియోగం సమస్యకు దోహదం చేస్తాయన్నారు. దంత సంరక్షణను నిర్లక్ష్యం చేయడం నొప్పి, అసౌకర్యం, దంతాల నష్టం, ఖరీదైన చికిత్సల అవసరానికి దారి తీస్తుందన్నారు. లవంగం, వేప, అల్లం వంటి ఆయుర్వేద పదార్థాలతో సమృద్ధిగా ఉన్న డాబర్ రెడ్ పేస్ట్ ఫలకం నిర్మాణం, బ్యాక్టీరియాకు వ్యతిరేకంగా సహజ రక్షణను అందిస్తుందన్నారు.

## మొక్కు బడిగా జిహెచ్ఎంసి పూడికతీత పనులు

- క్లీనింగ్ పేరుతో లక్షల్లో దండుకుంటున్న కాంట్రాక్టర్లు
- జిహెచ్ఎంసి అధికారులకు వాటాలు..?

**అంబర్‌పేట్, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** వర్షా కాలాన్ని పురస్కరించుకుని జిహెచ్ఎంసి సర్కిల్ -16 పరిధిలోని అంబర్ పేట నియోజక వర్గంలోని వివిధ డివిజన్లలో చేపడుతున్న వరద నీటి కాలువల పూడికతీత పనుల్లో అవకతవకలు జరుగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతిసారి వర్షాకాలానికి ముందు డివిజన్ల వారిగా ఉన్న వరద నీటి కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, వ్యర్థాలను శుభ్రం చేసే పనులను జిహెచ్ఎంసి సర్కిల్ అధికారులు ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పగిస్తున్నారు. దీనికిగాను జిహెచ్ఎంసి లక్షల్లో ప్రైవేట్ కాంట్రాక్టర్లకు చెల్లిస్తుంది. తద్వారా వర్షాకాలం వరద కాలువల ద్వారా వర్షపు నీరు సవ్యంగా వెళ్లి వరద ముంపు



సమస్యకు ఉండకుండా చర్యలు తీసుకుం టుంది. ఈ పనులను ప్రైవేట్ కాంట్రాక్టర్ లు సక్రమంగా చేపట్టడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ప్రస్తుతం సర్కిల్ -16 పరిధిలోని నల్లకుంట, అంబర్ పేట్, బాగ్ అంబర్ పేట్, గోల్నాక, కాచిగూడ, హిమాయత్ నగర్ డివిజన్లో ప్రైవేట్ కాంట్రాక్టర్లు చేపడుతున్న వరద నీటి కాలువల పూడికతీత పనులు నామమాత్రంగా జరుగుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. వరద నీటి కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, వ్యర్థాలను పూర్తిస్థాయిలో తొలగించాల్సిన కాంట్రాక్టర్లు, వారి తాలూకు మనుషులు నామమాత్రంగా పనులు చేస్తున్నట్లు వారు పేర్కొంటున్నారు. పై పైన పనులు చేపడుతుండడంతో వరద నీటి కాలువల్లో చెత్తాచెదారం, మట్టి ఎక్కడికక్కడే ఉండి వర్షాకాలం వరద నీరు సవ్యంగా వెళ్లే అవకాశం లేదని, తద్వారా బస్తీలు, కాలనీలకు వరద ముంపు ప్రమాదం పొంచి ఉండే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై జిహెచ్ఎంసి సర్కిల్ -16 ఇంజినీరింగ్ విభాగం అధికారులకు సమాచారం ఉన్న వారు పట్టించుకోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ పనులు అప్పగించినందుకు గాను ప్రైవేట్ కాంట్రాక్టర్లనుంచి సంబంధిత అధికారులకు వాటాలు అందుతుండడంతో వారు ఫిర్యాదులు అందిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు స్పందించి అంబర్ పేట సర్కిల్ లో వరద నీటి కాలువల పూడికతీత పనులు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com